# హైదరాబాద్ మెట్రో రైలు ప్రభుత్వపరం

సాగిస్తున్నారు. మెట్రో ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సుమారు 86 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయి. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్--1ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ఫేజ్--1, ప్రతిపాదిత ఫేజ్--2 నెట్‌వర్క్ రూపకల్పన, పనులు, ప్రణాళిక, అమలు, సేవల అందజేతలో సమన్వయం సాధ్యమవుతుంది. భవిష్యత్‌లోనూ హైదరాబాద్ నగరానికి మరింత సమగ్ర, ఆధారపడదగిన, ప్రయాణికులకు అనుకూలమైన మెట్రో రైలు నెట్‌వర్క్ ఏర్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

### ముఖ్యమంత్రితో ఎల్ అండ్ టీ ఛైర్మన్ భేటీ

ఎల్ అండ్ టీ నుంచి మెట్రో రైలును స్వాధీనం చేసుకునే ఒప్పందానికి ముందుగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఎల్ అండ్ టీ ఛైర్మన్, ఎండీ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారిద్దరి మధ్య చర్చలు జరిగాయి.

### విలీనం వల్ల ప్రయోజనం

ఇకపోతే హైదరాబాద్ మెట్రో రైల్ ప్రభుత్వంలో విలీనం వల్ల ప్రభుత్వానికి మేలు జరుగుతుంది అని భావిస్తోంది. విలీనం వల్ల మెట్రో రెండో దశ విస్తరణ మరింత ఈజీ అయ్యే అవకాశం ఉంది అని భావిస్తున్నారు. మరోవైపు ప్రైవేట్ సంస్థలు లాభదాయకం కాని మార్గాల్లో పెట్టుబడులు పెట్టేందుకు వెనకాడుతుంటాయి. కానీ ప్రభుత్వం నేరుగా నిర్వహిస్తే ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పాతబస్తీ వంటి రద్దీ ప్రాంతాలకు, విమానాశ్రయానికి మెట్రోను వేగంగా విస్తరించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం మీద మెట్రో ప్రభుత్వంలో విలీనం కావడం ఒక కత్తి మీద సాము లాంటిదే అన్న అభిప్రాయం కూడా వెల్లడవుతుంది. ప్రయాణికులకు రాయితీలు కల్పిస్తూనే ప్రైవేట్ సంస్థల తరహాలో నాణ్యమైన సేవలను కొనసాగించడం ప్రభుత్వానికి ఒక పెద్ద పరీక్షగా మారే అవకాశం ఉంది. హైదరబాద్ మెట్రోను మరో ఆర్టీసీలా కాకుండా అత్యాధునిక ప్రభుత్వ రవాణా వ్యవస్థగా తీర్చిదిద్దగలిగితేనే ఈ విలీనానికి పూర్తి సార్థకత లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

# ఉత్కంఠం రేపుతున్న ఎగ్జిట్ పోల్స్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా ఆసక్తి రేపిన కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియడంతో, పలు జాతీయ సర్వే సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను విడుదల చేశాయి. ఈ అంచనాలు మిశ్రమ ఫలితాలను సూచిస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో నువ్వానేనా అన్నట్టు పోటీ ఉండగా, తమిళనాడులో డీఎంకే కూటమి వైపు మొగ్గు కనిపిస్తోంది. కేరళలోనూ హోరాహోరీ పోరు తప్పదని సర్వేలు చెబుతున్నాయి.

### తమిళనాడు ఎగ్జిట్ పోల్స్ (మొత్తం స్థానాలు: 234)

తమిళనాడులో డీఎంకే కూటమి మరోసారి అధికారం చేపట్టే అవకాశాలున్నాయని చాలా సర్వేలు అంచనా వేశాయి. అయితే, నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ గణనీయమైన ఓట్లను సాధించి, రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించినట్లు తెలుస్తోంది.

**పీపుల్స్ పల్స్:** డీఎంకే కూటమి 125–145, అన్నాడీఎంకే కూటమి 65–80, టీవీకే 18–24.
**మ్యాట్రిజ్:** డీఎంకే కూటమి 122–132, అన్నాడీఎంకే కూటమి 87–100, టీవీకే 10–12.
**చాణక్య స్ట్రాటజీస్:** డీఎంకే కూటమి 145–160, అన్నాడీఎంకే కూటమి 50–65, టీవీకే 13–18.
సీఎన్ఎన్–న్యూస్18 సర్వే ప్రకారం, ఓట్ల శాతంలో అన్నాడీఎంకే కూటమికి 39.9 శాతంతో స్వల్ప ఆధిక్యం ఉన్నప్పటికీ, డీఎంకే కూటమి 38.9 శాతం ఓట్లతో వెనుకబడింది. అయితే, టీవీకే పార్టీ 15.8 శాతం ఓట్లతో ఫలితాలను ప్రభావితం చేయనుంది.

### పశ్చిమ బెంగాల్ ఎగ్జిట్ పోల్స్ (మొత్తం స్థానాలు: 294)

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలపై సర్వే సంస్థల మధ్య భిన్న అంచనాలు వ్యక్తమయ్యాయి. అధికార తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు ఉంటుందని అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. అయితే, ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వస్తుందనే దానిపై ఏకాభిప్రాయం లేదు. కాంగ్రెస్, వామపక్షాల అవకాశాలపై స్పష్టత లేదు.

**పీపుల్స్ పల్స్:** తృణమూల్ కూటమి 177–187, బీజేపీ 95–110.
**మ్యాట్రిజ్:** బీజేపీ 146–161, తృణమూల్ కూటమి 125–140.
**పీ–మార్క్:** బీజేపీ 150–175, టీఎంసీ కూటమి 118–138.
**ఏబీపీ–సీ ఓటర్:** టీఎంసీ 152--164, బీజేపీ 109--121.
**ఇండియా టుడే – యాక్సిస్ మై ఇండియా:** బీజేపీ 134--160, టీఎంసీ 130--156.
**రిపబ్లిక్ – జన్ కీ బాత్:** బీజేపీ 162--185, టీఎంసీ 104--121.
**ఎన్డీటీవీ పోల్ ఆఫ్ పోల్స్:** టీఎంసీ 156, బీజేపీ 121.

### కేరళ ఎగ్జిట్ పోల్స్ (మొత్తం స్థానాలు: 140)

కేరళలో అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష యూడీఎఫ్ మధ్య గట్టి పోటీ నెలకొన్నట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చాలా సర్వేలు యూడీఎఫ్‌కు స్వల్ప ఆధిక్యం కనబరిచాయి.

**మ్యాట్రిజ్:** యూడీఎఫ్ 70–75, ఎల్డీఎఫ్ 60–65, ఎన్డీయే 3–5.
**ఓట్ వైబ్:** యూడీఎఫ్ 79–80, ఎల్డీఎఫ్ 58–68, ఎన్డీయే 0–4.
**పీపుల్ ఇన్ సైట్:** యూడీఎఫ్ 66–76, ఎల్డీఎఫ్ 58–68, బీజేపీ 10–14.
ఈ అంచనాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. అసలు విజేతలెవరో తెలియాలంటే ఓట్ల లెక్కింపు వరకు వేచి చూడాల్సిందే.

# తెలంగాణ పది ఫలితాలు విడుదల

మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,28,239 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాల్లో ములుగు జిల్లా 99.30 శాతంతో రాష్ట్రంలోనే అత్యధిక ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, 89.23 శాతంతో హైదరాబాద్ జిల్లా అత్యల్ప ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదవడం విశేషం. ఇక మీడియంల వారీగా చూస్తే.. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 95.86 శాతంతో సత్తా చాటగా, తెలుగు మీడియంలో 89.14 శాతం, ఉర్దూ మీడియంలో 86.71 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది విద్యాశాఖ రెండు కీలక మార్పులు చేసింది. గతంలో మాదిరిగా గ్రేడ్లు కాకుండా, ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు. అంతేకాకుండా, విద్యార్థుల సౌలభ్యం కోసం తొలిసారిగా వాట్సాప్ ద్వారా ఫలితాలు తెలుసుకునే సదుపాయాన్ని కల్పించారు. తమ ఫలితాలను పొందాలనుకునే వారు 80969 58096 అనే వాట్సాప్ నెంబర్‌కు 'హాయ్' అని మెసేజ్ పంపితే చాలు, వివరాలు వస్తాయి. వాట్సాప్‌తో పాటు అధికారిక వెబ్‌సైట్లలో కూడా విద్యార్థులు తమ మార్కుల మెమోలను చూసుకోవచ్చని అధికారులు తెలిపారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సులభంగా ఫలితాలను తెలుసుకునే వీలు కలిగింది. మరోవైపు, ఫలితాలపై రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు రేపటి నుంచి మే 15 వరకు అవకాశం కల్పించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 5 నుంచి 12 వరకు నిర్వహించనుండగా, ఈ పరీక్షల ఫీజు చెల్లింపునకు మే 14వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించారు.

# మంత్రి పదవిపై కోదండరాం ఆసక్తికర వ్యాఖ్యలు

శుక్లాకు విజ్ఞప్తి చేయగా ఎట్టకేలకు సర్కార్ సిఫార్సులను ఆమోదించారు. దీంతో కోదండరాం, మంత్రి అజారుద్దీన్‌ల ఎమ్మెల్సీ పదవికి గవర్నర్ ఆమోదముద్ర వేయడంతో సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. దీంతో ఇటీవలె కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన కోదండరాం తాజాగా మంత్రి పదవిపై చేసిన వ్యాఖ్యలు ఇంట్రెస్టింగ్‌గా మారాయి. తనకు మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చెప్పలేదని పేర్కొన్నారు. అదే సమయంలో తాను కూడా తనకు మంత్రి పదవి కావాలని కాంగ్రెస్ పార్టీని అడగలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వ్యూహాల్లో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ పార్టీ మద్దతు ఇచ్చిందని కోదండరాం గుర్తు చేశారు. తాము మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కావాలనే ఆశ లేదని పేర్కొన్నారు. ఇక అదే సమయంలో తెలంగాణ జన సమితి ఏర్పాటైన తర్వాత రాష్ట్రంలో చేయని ప్రజా పోరాటాలు లేవని ఎమ్మెల్సీ కోదండరాం తేల్చి చెప్పారు. టీజేఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కోదండరాం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజలకు అవసరమైనప్పుడు వారికి తోడుగా టీజేఎస్ పార్టీ ఉందని వెల్లడించారు. మే 12వ తేదీన జరగనున్న టీజేఎస్ పార్టీ ప్లీనరీలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో తాము ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నామని ఎమ్మెల్సీ కోదండరాం చెప్పారు. తమను ఎన్నో కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. కేసీఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా టీజేఎస్ పార్టీ పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో, ప్రజలకు ఇచ్చిన మాట కోసం ముందుకు నడుస్తున్నామని వెల్లడించారు. ఇక టీజేఎస్ చిన్న పార్టీ అని హేళన చేసినప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసినట్లు కోదండరాం తెలిపారు. చేసే పని నిజాయితీగా ఉండాలని వేరుగా పార్టీ పెట్టినట్లు వెల్లడించారు. ఎన్ని అడ్డంకులు, ఆటు పోట్లు, అవహేళనలను ఎదురైనా పార్టీని ముందుకు నడుపుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలకు దూరంగా ఉన్న పార్టీ ఎప్పుడూ నిలబడదని అందుకే కేసీఆర్ బయటికి వస్తున్నారని పేర్కొన్నారు. తాము సరిగ్గానే ఉన్నామని తెలంగాణ ప్రజలే మారాలని కేసీఆర్ భావిస్తున్నారని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబంలో ఉన్న లోపాలను కవిత బయట పెడుతోందని బీఆర్ఎస్ పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకనే చెబుతున్నారని కోదండరాం ఆరోపించారు.

# బెంగళూరులో వర్ష బీభత్సం

బౌరింగ్, లేడీ కర్జాన్ ఆసుపత్రి సమీపంలో ప్రహరీ గోడ కూలిన ఘటనలో ముగ్గురు చిన్నారుల సహా ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. ఘటన గురించి సమాచారం తెలియగానే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అక్కడకు చేరుకున్నారు. బౌరింగ్ ఆసుపత్రి ప్రాంగణం సమీపంలో జరిగిన గోడ కూలిన ఘోరమైన ఘటనలో ఏడుగురు మరణించినట్లు సీఎంఓ ధ్రువీకరించింది. బాధిత కుటుంబాలకు సీఎం సిద్ధూ ఆర్థిక సాయం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ప్రభుత్వం తరఫున అందజేయనున్నట్టు సీఎం తెలిపారు. భారీ వర్షాలు, బలమైన గాలులు, వడగళ్ల వాన ఆ ప్రాంతాన్ని ముంచెత్తింది. ఆ సమయంలో ఏడుగురు బాధితులు గోడ దగ్గర తలదాచుకుంటుండగా అది అకస్మాత్తుగా కూలిపోయింది. పోలీసులు, అత్యవసర సేవల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో శిథిలాల నుంచి మృతదేహాలను గాయపడిన వారిని బయటకు తీశారు. ఈ ఘటన గురించి సమాచారం అందిన వెంటనే తాను సంఘటనా స్థలానికి బయలుదేరినట్లు డిప్యూటీ ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. "పోలీస్ కమిషనర్‌తో మాట్లాడాను వెంటనే సంఘటనా స్థలానికి వెళ్తున్నాను. బాధితులకు వీలైనంత వరకూ సాయం చేస్తాం" అని ఆయన విలేకరులతో అన్నారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసి, జనజీవనం అస్తవ్యస్తమైంది. అత్యధికంగా కాటన్‌పేట్‌లో 77.5 మి.మీ. వర్షపాతం నమోదయ్యింది. తర్వాత చామరాజ్‌పేట్ 77.0 మి.మీ., పులకేశినగర్ 62.0 మి.మీ., విశ్వేశ్వరపురం 60.5 మి.మీ.లలో వర్షపాతం కురిసింది. నేరిగ (55.0 మి.మీ.), రాజమహల్ గుట్టహళ్లి (54.0 మి.మీ.), బీటీఎం లేఅవుట్ (47.0 మి.మీ.) సహా పలు ఇతర ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురిశాయి. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచిపోయి, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రద్దీ సమయాల్లో ప్రయాణికుల కష్టాలు మరింత పెరిగాయి.

# డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలు ఆన్‌లైన్‌లోనే

ముందుకొచ్చిన 8 కంపెనీలకు భూముల కేటాయింపు పూర్తయ్యిందని, మే నెల రెండో వారంలో ఇవన్నీ గ్రౌండ్ అవుతాయని అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అధికారులు వివరించారు. డ్రోన్ సిటీ మాస్టర్ ప్లాన్ ఖరారయ్యిందని అధికారులు ఇచ్చిన వివరణ పై స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు ఈ ఏడాది జూలై నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### సీసీ కెమేరాలతో నేర నియంత్రణ చర్యలు

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా ఆంధ్రప్రదేశ్‌లో సీసీ టీవీ కెమేరాల ఏర్పాటు, వాటి వినియోగం, పర్యవేక్షణ జరుగుతోందని అధికారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలో నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడంతో పాటు మిస్సింగ్ కేసుల ట్రేసింగ్, వాహనాల దొంగతనాల వంటి కేసులు వేగంగా కొలిక్కి వస్తున్నాయని చెప్పారు. అయితే సీసీ కెమేరాలు లేని ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల డేటాను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

### రియల్ టైమ్‌లో స్పందించేలా చర్యలు

రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమేరాలతో పాటు శాటిలైట్ డేటాను వినియోగించుకునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారుకు సీఎం చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. శాటిలైట్ సమాచారాన్ని ఆర్టీజీఎస్ కు అనుసంధానించి వేగంగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు.
ఇటీవల తిరుమల–తిరుపతి సమీపంలో శేషాచల అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించిన ఘటనపై వేగంగా స్పందించే అవకాశం ఉండేదన్నారు. డీజిల్, పెట్రోలు సరఫరా పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలతో మళ్లీ సాధారణ స్థితికి నెలకొందని, అయితే సమస్య ఉత్పన్నం కాకముందే రియల్ టైమ్‌లో స్పందించేలా చర్యలు ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

# టీడీపీ కార్యకర్తలు మీసం మెలేసి నిలబడతారు

మాట్లాడుతూ 'అనుభవంతో పాటు యువశక్తికి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుదేశం పార్టీ కమిటీలు ఏర్పాటు చేశాం. బాధ్యతలు స్వీకరించిన అందరికీ ఆల్ ద బెస్ట్. కొత్త ఎనర్జీతో పనిచేయాలి. కార్యకర్తే అధినేత అని నిరూపిస్తున్న పార్టీ టీడీపీ. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఓ సామాన్య కార్యకర్తగా ప్రజల మధ్యలో కూర్చుంటే అదే సమయంలో కార్యకర్తలు స్టేజీపై కూర్చున్నారు. దేశంలో వేరే పార్టీలో ఇలాంటివి సాధ్యం కావు. 44 ఏళ్లుగా అనేక సవాళ్లు ఎదుర్కొన్నాం. చిన్న చిన్న విషయాలకు గొడవపడొద్దు. ఎమ్మెల్యేలు తప్పు చేస్తే రాష్ట్రమంతా మనమీద విమర్శలు వస్తాయి. మంత్రులు ఏమైనా తప్పిదాలు చేసినా, వివాదాల్లో చిక్కుకున్నా జాతీయ స్థాయిలో వార్తలు వస్తాయి. కనుక చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని' పార్టీ నేతలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

### గాడిన పెడుతున్నాం.. లక్ష్యాలను చేరుకుంటున్నాం

'వెంటిలేటర్ మీదున్న ఆర్థిక వ్యవస్థను కేంద్ర సాయంతో గట్టెక్కిస్తున్నాం. ఒక్కొక్కడుగు వేస్తున్నాం, వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం. నిలిచిన కేంద్ర పథకాలను పునరుద్దరించాం. అప్పులను రీ–షెడ్యూల్ చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాం. సంక్షేమం అందిస్తున్నాం. సుపరిపాలనతో వాట్సాప్ సేవలు అందిస్తున్నాం. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'ఇరిగేషన్ ప్రాజెక్టులు పరుగులు పెట్టిస్తున్నాం. పోలవరం, అమరావతి పనులు చేపడుతున్నాం. స్టీల్ ప్లాంట్ ను రివైవ్ చేయగలుగుతున్నాం. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకున్నాం. రాష్ట్రానికి గత పాలనలో పోయిన బ్రాండ్ నమ్మకాన్ని తిరిగి తీసుకురాగలిగాం. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తున్నాం. విధ్వంసమైన విద్యుత్ వ్యవస్థను పునరుద్దరించాం. ట్రూ అప్ ఛార్జీ భారం భరిస్తున్నాం. ట్రూ డౌన్ ఛార్జీల ద్వారా ప్రజలపై విద్యుత్ భారం తగ్గిస్తున్నాం. కరెంట్ ఛార్జీల పెంచకుండా పాలన చేపడుతున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

### కరెంట్ చార్జీలు తగ్గించే ఆలోచనలో ఉన్నాం

'విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. గతేడాది 30 పైసలు తగ్గించాం, మరో 30 పైసలు తగ్గించేలా ప్రణాళికలు రూపొందించాం. కరెంట్ ఛార్జీలు తగ్గించే ఆలోచనతో పని చేస్తున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 'పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు పూర్తి చేసుకుంటున్నాం. విశాఖను టెక్ నగరంగా మారుస్తాం. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. నిధుల లభ్యత తక్కువగా ఉన్నా సమర్థ పాలనతో పనులన్నీ చేస్తున్నాం. తెలంగాణలో రాష్ట్ర ఆదాయంలో జీతాలకు 45 శాతం ఖర్చు పెడుతోంటే మన రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 99 శాతం జీతాలకు ఖర్చు పెడుతున్నాం. అభివృద్ధి–సంక్షేమం ఆగకూడదని నిరంతరంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎంతో కష్టపడి పని చేస్తున్నాం. ఠంచనుగా ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నాం. దేశంలోని బెస్ట్ పాలసీలను అమలు చేస్తున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు.

### కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదు

'మనం చేసిన మంచినే కాదు, ప్రత్యర్థుల కుట్రలను ప్రజలకు వివరించాలి. గొడ్డలి పార్టీ చేస్తున్న చెడును అనునిత్యం ప్రజలకు చెప్పాలి. అధికారంలో ఉండగా నాశనం చేసింది చాలక ఇప్పుడూ కుట్రలు చేస్తున్నారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదు అభివృద్ధి గిట్టదు'అని వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. 'రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకురావాలంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం ప్రత్యర్థులు చేస్తున్నారు. ఇంత అడ్డుకుంటున్నా పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు కాలం చెల్లింది'అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

### ఆపరేషన్ సింధూర్‌కు తామే డ్రోన్లు పంపామని గొడ్డలిపార్టీ చెప్పేలా ఉంది

'ఓసీడీ అనేది ఓ వ్యాధి, గొడ్డలి పార్టీకి సీసీడీ వ్యాధి సోకింది. క్రెడిట్ చోరీ డిజార్డరుతో గొడ్డలి పార్టీ మానసిక అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే దేశానికి స్వాతంత్ర్యం కూడా తామే తెచ్చానని చెబుతారు'అని సీఎం చంద్రబాబు నాయుడు ఎద్దేవా చేశారు. 'ఆపరేషన్ సింధూర్‌కు అవసరమైన డ్రోన్లను కూడా తామే పంపామని గొడ్డలి పార్టీ చెప్పేలా ఉంది. మనకే అనుమానం వచ్చేలా ఫేక్ ప్రచారం చేయడంలో గొడ్డలి పార్టీ ముందుంటుంది. సొంత బాబాయి వివేకాను హత్య చేసి నెపం మనపై నెట్టారు.

వాళ్ల కార్యకర్తను కారుతో తొక్కించి ఆ పాపాన్ని మన పైకే నెట్టారు. కబ్జా చేసిన ఆస్తుల కోసం కడపలో అనుచరుడినే చంపేశారు వాస్తవాలు బయటపడితే ఎదురు దాడి చేస్తున్నారు. నా జీవితంలో రాజకీయ నేతలతో పోరాడాను కానీ నేరస్తులతో పోరాడలేదు. తొలిసారిగా నేరస్తులతో పోరాడుతున్నాం. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. మనది అభివృద్ధి, వాళ్లది అవినీతి మనది వికాసం, వాళ్లది విధ్వంసం. మనం రిలాక్స్ అయితే అబద్దాలు ప్రపంచమంతా తిరుగుతాయి. అందుకే ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి'అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

# ఎన్నికలకు ముందు దానవీరశూరకర్ణ, ఎన్నికల తర్వాత కుంభకర్ణ

ఉందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాలు, మండలాల్లో ఉండే సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. మరో సంవత్సరం తర్వాత రేవంత్ రెడ్డి చెబితే, కూర్చున్న కుక్క కూడా లేవదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ దుర్మార్గపు, అరాచకపు పాలనను మరొక్క సంవత్సరం తట్టుకుంటే, చివరి ఏడాది అంతా ఎన్నికల హడావుడి ఉంటుందని అన్నారు.

# కేసీఆర్‌ను కవిత విమర్శించడం బాధేసింది

తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కవిత నూతన పార్టీ ఏర్పాటుపై స్పందించిన కోమటిరెడ్డి ఆమెపై విమర్శలు గుప్పించారు. అసలు కవిత ఒక కొత్త పార్టీని పెట్టడమే హాస్యాస్పదం అంటూ మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నలుగురు కో ఆప్షన్ సభ్యులను ఎన్నిక చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వారికి అభినందనలు తెలియజేశారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి కేసీఆర్ లాంటి ఒక ఉద్యమ కారుడి కుమార్తెగా తనకు ఉన్న బాధ్యతను కవిత గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు. తన మొట్టమొదటి సమావేశంలోనే తండ్రిని విమర్శించడం ద్వారా కవిత సమాజంలో తనకు ఉన్న మర్యాదను కోల్పోయారని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసిన కేసీఆర్‌పై కవిత విమర్శలు చేయడం వ్యక్తిగతంగా తనకు బాధ కలిగించిందని వెల్లడించారు. కన్న తండ్రికి గౌరవం ఇవ్వని కవిత ఇక తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎలా ఆదర్శంగా నిలుస్తారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. కల్వకుంట్ల కుటుంబంలో ఉన్న విభేదాలను రాజకీయాల్లోకి తీసుకురావడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఇక దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇంకా క్లారిటీ రాలేదని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఆ ఢిల్లీ మద్యం కేసు ఇంకా పూర్తిగా ముగియలేదని గుర్తు చేశారు. డబ్బులు బాగా ఉన్నాయి కదా అని కొత్త పార్టీ పెట్టడం వల్ల.. నాయకత్వం రావడం అంత సులభం ఏమీ కాదని తెలిపారు. అదే సమయంలో కవిత తన కొత్త పార్టీ పేరును టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన) గా నామకరణం చేయడం కూడా ఒక జోక్ అని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఇక కవిత ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేస్తే కనీసం డిపాజిట్లు కూడా దక్కవని ఎద్దేవా చేశారు. తన కన్న తండ్రి కేసీఆర్‌పై విమర్శలు చేయడం ద్వారా కవిత తన ప్రతిష్టను తానే దిగజార్చుకున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తనకు ఎలాంటి పదవి ఇచ్చినా ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధాల కారణంగా రాష్ట్రంలో, దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడిందని పేర్కొన్నారు. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం ముగిసిన తర్వాత ప్రస్తుత పరిస్థితులు మళ్లీ సాధారణ స్థితికి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీడీపీలో నవశకం ప్రారంభం

నేతలు అయిన యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరిలు కీలక బాధ్యతల్లో ఉండటం విశేషం.

### అవమానాలు మెట్టుగా మార్చుకున్న లోకేశ్

ఇకపోతే టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేశ్ తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. రాజకీయం అంటే వారసత్వం కాదు రాజకీయం అంటే నిరంతర పోరాటం అని లోకేశ్ పొలిటికల్ కెరీర్‌లో నిరూపితం అయ్యింది. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా, దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడిగా ఉన్నప్పటికీ లోకేశ్ ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. ఇతర రాజకీయ పార్టీలు చేసే ఒక్కో విమర్శను తట్టుకుని నిలబడ్డారు. అలా నారా లోకేశ్ తాను ఎదుర్కొంటున్న అవమానాలను ఆయుధంగా మెట్టుగా మార్చుకుని నేడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు.

### పొలిటికల్ కెరీర్‌ను మార్చేసిన యువగళం

నారా లోకేశ్ రాజకీయ జీవితంలో యువగళం పాదయాత్ర ఒక మైలురాయి అని చెప్పుకోవచ్చు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేందుకు చేపట్టిన యువగళం పాదయాత్ర లోకేశ్‌ను మరోస్థాయికి తీసుకెళ్లింది. ఎండలు మండినా, వానలు ముంచెత్తినా, ప్రత్యర్థులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా, మైకులు లాగినా, స్టూళ్లు సైతం లాగేసుకున్నా ఏ మాత్రం బెదరలేదు నారా లోకేశ్. తన పాదయాత్రలో లక్షలాది మంది ప్రజల కన్నీళ్లను తుడుస్తూ వేలాది మంది కార్యకర్తలకు భరోసా ఇస్తూ కుప్పం నుంచి విశాఖపట్నం వరకు దాదాపు 3132 కిలోమీటర్ల మేర నారా లోకేశ్ ఈ యువగళం పాదయాత్ర చేశారు.

### అపజయాలే విజయాలుగా మలచుకున్న యువనేత

అపజయాలే నిచ్చెన మెట్లుగా మలచుకున్నారు నారా లోకేశ్. 2019 ఎన్నికల్లో మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నారా లోకేశ్ పోటీ చేసి ఓటమి చవిచూశారు. తొలిసారి ప్రజాక్షేత్రంలో పోటీకి దిగిన నారా లోకేశ్‌ను ఓటమి ఆహ్వానించడంతో ఏమాత్రం కృంగిపోలేదు. రెట్టింపు ఉత్సాహంతో పనిచేశారు. ఆ అపజయాన్నే విజయానికి నిచ్చెనగా మలచుకున్నారు. ఎక్కడ అయితే ఓడిపోయామో అక్కడ గెలవాలనే సంకల్పంతో తీవ్రంగా కృషి చేశారు. అదే మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో జల్లెడపట్టేశారు. మంగళగిరిలోనే మకాం వేసి ప్రతీ ఇంటిని తట్టారు. ప్రతీ గుండెను పలకరించారు. దీంతో 2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించారు. అనంతరం కూటమి ప్రభుత్వంలో కీలకంగా మారారు. చంద్రబాబు నాయుడు కేబినెట్‌లో అత్యంత కీలకమైన ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా పనిచేస్తున్నారు. తాజాగా టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులు అయ్యారు.

# తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణం చేపట్టే కార్యాచరణ వేగవంతం చేయాలి

నాగేశ్వరరావు, ఎంపీ వేం నరేందర్ రెడ్డితోపాటు నీటి పారుదల శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. తుమ్మడిహెట్టి బ్యారేజ్‌ని ఎంత ఎత్తున నిర్మించాలి ఎంత ఎత్తులో నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకునే వీలుందని సమావేశంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

### ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.11వేల కోట్లు ఖర్చు

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేసిందని కొన్ని ప్రాంతాల్లో కాల్వల నిర్మాణం కూడా జరిగింది. 71.5 కి.మీ మేరకు కెనాల్ వర్క్ జరిగిందని అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే కనీసం 100 టీఎంసీల నీటిని వినియోగించుకునే వీలుంటుందని తెలంగాణ ప్రయోజనాలు నెరవేరుతాయని సూచించారు.

ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలన్నిటిని సద్వినియోగం చేసుకునేందుకు 150 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మించాలని నిపుణులు సూచించారు. గతంలో జరిగిన చర్చల ప్రకారం మహారాష్ట్ర 148 మీటర్ల ఎత్తు నిర్మించేందుకు అంగీకరించిందని, 152 మీటర్ల ఎత్తు నిర్మిస్తే మహారాష్ట్ర పరిధిలో ముంపు ప్రభావం ఉంటుందని మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తు నిర్మిస్తే తక్కువ ఖర్చుతో నీటిని తీసుకునే వీలుందని ఇంజనీరింగ్ నిపుణులు సూచించారు.

### కేంద్రానికి కిషన్ రెడ్డి లేఖ రాయాలి

ఈ బ్యారేజీ నిర్మాణం చేపడితే ఆదిలాబాద్‌తో పాటు తెలంగాణలో మెట్ట ప్రాంతాల రైతులకు సాగు, తాగు నీటిని అందించవచ్చని, అలాగే, తక్కువ ఖర్చుతో గ్రావిటీపై శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని తరలించేందుకు వీలుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రాజెక్ట్ ప్రాధాన్యత దృష్ట్యా వెంటనే మహారాష్ట్రతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని ఎక్కడైనా ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

మహారాష్ట్రలో బీజేపీ అధికారంలో ఉన్నందున ఆ ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంటనే లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూచించారు.

### తుమ్మిడిహెట్టి బ్యారేజి నిర్మించాల్సిన అవసరం ఉంది

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మించాల్సిన అవసరం ఉన్నందున మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ రైతుల తరఫున కూడా విజ్ఞప్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ సమావేశం ముగిసిన వెంటనే కిషన్ రెడ్డికి లేఖ రాయాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రేపు కేంద్ర మంత్రి అపాయింట్మెంట్ తీసుకొని నేరుగా కలిసి చర్చించాలని కూడా చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా చేపడుతున్న జియో టెస్టింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వానలు పడేలోపు పనులు పూర్తి చేయాలని మరోసారి స్పష్టం చేశారు.

# బద్వేల్‌లో హనీ ట్రాప్

**- బద్వేలు సాఫ్ట్వేర్ ఇంజనీర్ వలపు వల రూ 81.67 లక్షలు టోకరా కేసు నమోదు చేసిన బద్వేలు అర్బన్ పోలీసులు**

**బద్వేలు** కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ గూడెం గ్రామానికి చెందిన ఒక సాఫ్ట్వేర్ ఇంజనీర్ హనీ ట్రాప్ చిక్కి రూ 81.67 లక్ష రూపాయలు పోగొట్టుకున్నాడు తాను మోసపోయిన విషయం తెలుసుకొని అతను బద్వేల్ అర్బన్ పోలీసులకు ఆశ్రయించాడు ఇప్పుడు ఈ విషయం కడప జిల్లాలో సంచలనంగా మారింది సీఐ రామకృష్ణ చెప్పిన వివరాల మేరకు. బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఆన్‌లైన్ మోసం కేసు నమోదు చేయబడింది. గూడెం గ్రామానికి చెందిన ఊరుబిండి అశోక్ (31 సంవత్సరాలు), ప్రస్తుతం సాఫ్ట్వేర్ ఉద్యోగిగా చెన్నైలో పనిచేస్తున్నాడు, తన ఫిర్యాదులో తెలియజేసిన వివరాల ప్రకారం, ఊరుబిండి అశోక్‌కు పూజిత రెడ్డిఅనే ఇన్‌స్టాగ్రామ్ ఐడి ద్వారా సందేశం రావడం జరిగింది. ఆ ఐడిని నడిపినది మానస ఏ పూజితగా గుర్తించబడింది. అనంతరం నిందితుడు అదూరి రామలింగారెడ్డి, ఆమెను తన బంధువుగా పరిచయం చేసి, ఫిర్యాదుదారుని నమ్మేలా చేశాడు. ఆమె ఫిర్యాదుదారునితో సన్నిహితంగా మారి, ప్రేమ వ్యక్తం చేసి, వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చింది. "పూజిత రెడ్డి" అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పరచుకొని, ప్రేమ పేరుతో నమ్మకం పొందిన అనంతరం, వివిధ కారణాలు చూపిస్తూ దశల వారీగా భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు తెలిపాడు. ఫిర్యాదు ప్రకారం, పూజితగా పరిచయం అయిన వ్యక్తి, ఆమె కుటుంబ సభ్యులుగా నటించిన వారు మరియు గ్రామానికి చెందిన అదూరి రామలింగారెడ్డి కలిసి కుట్ర పన్ని, ఫోన్‌పే మరియు బ్యాంక్ ఖాతాల ద్వారా సుమారు రూ. 81,67,000/- వరకు డబ్బులు మోసపూరితంగా వసూలు చేసినట్లు ఆరోపించబడింది. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదుపై బద్వేల్ పోలీస్ స్టేషన్ నందు 71/2026 జ/బ 319(2),318(4),308(6) తీ/లి 3(5) బి.ఎన్.ఎస్ కేసుగా నమోదు చేసి, సంబంధిత వ్యక్తులపై విచారణ ప్రారంభించబడింది. ఈ మోసంలో పాల్గొన్న వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. ప్రజలు సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులకు డబ్బులు పంపే ముందు పూర్తిగా ధృవీకరించుకోవాలని పోలీస్ శాఖ సూచిస్తోంది. ఇటువంటి ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు

## ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిపై హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**తుగ్గలి** చిత్తూరు జిల్లాలోని వీ.కోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి ను హత్య చేసిన దుండగులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఏపీయూడబ్ల్యూజే తుగ్గలి మండల గౌరవ అధ్యక్షులు మురళీమోహన్ రెడ్డి,అధ్యక్షులు విజయ్,కమిటీ సభ్యులు బుధవారం రోజున తుగ్గలి తహసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి విలేకరి కొంతమంది దుండగులు అతి దారుణంగా హత్య చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని, హత్యకు పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వారు తెలియజేశారు. అదేవిధంగా ఇలాంటి దాడులను అరికట్టడానికి జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని వారు తెలియజేశారు. అలాగే హత్యకు గురైన జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే తుగ్గలి మండల కమిటీ సభ్యులు బసినేపల్లి శేఖర్,నాగేంద్ర,ఇమాములు, భార్గవ్,దేవరాజు,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మహా యజ్ఞంలా మట్లి మహాభారతం



**రాయచోటి,** కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని మట్టి పెద్దూరులో మహాభారతం మహా యజ్ఞంలో సాగుతోంది. తండోపతండాలుగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి మహాభారత అన్ని వీక్షిస్తున్నారు. పగటిపూట హరికథ, రాత్రివేళలో నాటకం మహాద్భుతంగా కళాకారులు ప్రదర్శిస్తున్నారు. గత పది రోజుల నుంచి నిర్వాహకులు ముమ్మరంగా కష్టపడి సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ద్రౌపతి మాతతో కలిసిన పాండవుల ఉత్సవ విగ్రహాలకు ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో నిర్వాహకులు పూజలు చేస్తున్నారు .భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి హరికథ, నాటకాలను చూసి తరిస్తున్నారు. మహాభారతం ప్రారంభోత్సవ రోజున తాంద్ర రాజా నాయుడు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అప్పలనేని నాగరాజరాయుడు, నందా తదితర మట్టి గ్రామస్తులు కలసికట్టుగా మహాభారతం చూసేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అలాగేమహాభారతం లో భాగంగా నాల్గవ రోజు రాయచోటి కి చెందిన టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వీరబల్లి మండలంలో మట్లి గ్రామం మాండవ్యనది తీరంలో వెలిసిన శ్రీ సీతా సమేత శ్రీ కోదండ రామస్వామి ఆలయం ఎదురుగా మహాభారతం కార్యక్రమం ఈ నెల 26 వ తేదీన నుండి మే 8 వ తేదీ వరకు పగలు హరికథలు,రాత్రి నాటక ప్రదర్శన అత్యంత వైభవంగ జరుగుతుంది.మహాభారతం చేసేందుకు వీరబల్ల మండలం నుండే కాకుండా ఇతర మండలాల నుండి కూడా భక్తులు తరలి వస్తున్నారు.ఈ రోజు నాల్గవ రోజు రాయచోటి కి చెందిన టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి సుమారు 2,500 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ధర్మకర్తలు మాట్లాడుతూ ప్రతి ఏటా మట్లి గ్రామ ప్రజలు సహకారంతో మహాభారతం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.భారతానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా త్రాగు నీటి తో పాటు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ రోజు శ్రీనివాసులు రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుణ్ణి ఆశీసులతో మంచి జరగాలని వారు ఆకాక్షించారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**చాగలమర్రి** చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొనడం జరిగింది.మద్దూరి గ్రామంలోని లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిల ప్రియ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ధ్వజస్తంభానికి ప్రాణప్రతిష్ట చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

**- ఎన్‌హెచ్-40పై సంయుక్త తనిఖీలకు శ్రీకారం**

**- 29 ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు**

**- వేగవంతమైన పరిష్కారానికి చర్యలు**

**- నెల రోజుల్లో 'ప్రమాద రహిత జిల్లా' లక్ష్యం**

**- జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ**



**నంద్యాల** నంద్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో జాతీయ రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్లపై సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి సంయుక్త తనిఖీ కోసం నిర్వహించిన బస్సు యాత్రను జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ గారితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జాతీయ రహదారులు గుర్తించిన బ్లాక్ స్పాట్లను పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ నంద్యాల జిల్లాను నెల రోజుల్లో 'ప్రమాద రహిత జిల్లా' గా తీర్చిదిద్దేందుకు "బ్లాక్ స్పాట్ పరిశీలన యాత్ర"ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొంటూ, ప్రమాదాల నియంత్రణకు సమగ్ర చర్యలు అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రమాదాల గణాంకాలుజిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గత రెండేళ్లుగా పెరుగుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. 2024 సంవత్సరంలో మొత్తం 542 ప్రమాదాలు సంభవించగా, 271 మంది మృతి చెందారన్నారు. 2025లో ప్రమాదాల సంఖ్య 567కి పెరిగి, మరణాలు 296కి చేరాయన్నారు. ఈ పరిస్థితి పట్ల కలెక్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.బ్లాక్ స్పాట్ల గుర్తింపుజిల్లా వ్యాప్తంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న 29 బ్లాక్ స్పాట్లను అధికారులు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. వాటిలో ఎన్‌హెచ్-40పై 9, ఎన్‌హెచ్-44పై 7, నంద్యాల పట్టణ పరిధిలో 6, ఎన్‌హెచ్-340 శీ మరియు 544 డి పై కలిపి 7 బ్లాక్ స్పాట్లు ఉన్నాయన్నారు. ఈ బ్లాక్ స్పాట్లను త్వరితగతిన సరిదిద్దేందుకు నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బి, పోలీస్, ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ శాఖల మధ్య సమన్వయం పెంచుతున్నట్లు తెలిపారు. వచ్చే ఒక నెలలో గుర్తించిన సమస్యలను పరిష్కరించి, నంద్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. వాహనదారులు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, జంక్షన్ల వద్ద అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం, ద్విచక్ర వాహనదారులు డ్రైవర్‌తో పాటు వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు.

## ఆంధ్రజ్యోతి విలేఖరిపై అనాగరిక చర్య

ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి ని అత్యంత కిరాతకంగా చంపడం సభ్య సమాజం తలదించుకునే సంఘటనని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ గ్రామ తెలుగుదేశం నాయకుడు మిల్టీ సురేష్ అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం అయిన జర్నలిస్టుపై ఇలాంటి దాడులు జరగడం పత్రికా స్వేచ్ఛను అణిచివేయడం అని మండిపడ్డారు. హత్యకు ప్రధాన నిందితుడైన తమీం తో పాటు సహకరించిన వారందరిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. వారి యొక్క కుటుంబానికి మనోధైర్యం ఇవ్వవలసిందిగా దైవాన్ని ప్రార్థిస్తూ జగన్మోహన్ రెడ్డి ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటూ ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపము మిల్టీ సురేష్ తెలియజేశారు.

## నంద్యాల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా అడ్వకేట్ ప్రసాద్ రెడ్డి నియామకం

**- మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రసాద్ రెడ్డి**




**నంద్యాల,** నంద్యాల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా నియమితులైన ప్రముఖ అడ్వకేట్ ప్రసాద్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. నంద్యాలలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ గారికి ప్రసాద్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా బాధ్యతలు అప్పగించినందుకు మంత్రి ఫరూక్ గారికి ధన్యవాదాలు తెలిపారు. మున్సిపాలిటీకి సంబంధించిన న్యాయపరమైన అంశాల్లో మరియు అభివృద్ధి పనుల్లో తన వంతు సహకారం అందిస్తూ, కౌన్సిల్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.మంత్రి ఫరూక్ గారు అడ్వకేట్ ప్రసాద్ రెడ్డిని అభినందిస్తూ, పదవీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి నంద్యాల పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏపీపీ రాజేష్ రెడ్డి, ఏజీపీ ఏ. వెంకటేశ్వర్లు, డి. ప్రతాప్ రెడ్డి, ఏ. రఘు ప్రకాష్, బి. వెంకట రెడ్డి, పి.డి.హెచ్. బాబు, బార్ సెక్రటరీ కె. గౌరీ శంకర్, ఏ. పురుషోత్తం, రాము రాయల్, జి. మద్దిలేటి, మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి, కృపాకర్ మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇరిగెల సోదరులు

**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ పట్టణంలోనిశ్రీ గాయత్రి నగర్ ఫంక్షన్ హాల్ నందు కొండపల్లి గ్రామానికి చెందిన ముడియం శంకర్ రెడ్డి కుమారుడు మల్లికార్జున రెడ్డి,అనిత రెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధువులను ఆళ్లగడ్డ జనసేన పార్టీ ఇంచార్జి ఇరిగేలా రాం పుల్లారెడ్డి తాలూకా జనసేన పార్టీ అధికారం ప్రతినిధి శ్రీ ఇరిగేల సూర్యనారాయణ రెడ్డి ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇరిగేల శంకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బండి హరి, డాలు రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో భాష్యం విజయభేరి...

తెలంగాణ రాష్ట్ర ఎస్ ఎస్ సి ఫలితాల్లో భాష్యం విద్యార్థిని, విద్యార్థులు సత్తా చాటారు. హైదరాబాద్ సంజీవ రెడ్డి నగర్ లోని భాష్యం విద్యాసంస్థల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్ భాష్యం మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా సాకేత్ రామ్ మాట్లాడుతూ తమ విద్యార్థులు పి. శృతి, ఆర్. గుణసాయి, శరణ్ రెడ్డి లు 600 మార్కులకు 595 మార్కులు సాధించగా,వి. ఎస్. ఎన్. శరణ్య, కె. ఎల్ డి. వి అనురాధ, కె. హనీషా లు 594 మార్కులు సాధించారని,590 కి పైగా మార్కులు ఏడుగురు,580 కి పైగా 203 మంది, 570 కి పైగా 434 మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు.విద్యార్థుల శ్రమ, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా భాష్యం గొప్ప గొప్ప విజయాలు సాధించిందని, విద్యా విధానంలో సమగ్ర ప్రణాళికతో భాష్యం జైత్రయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం సిబ్బంది, ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువులో ప్రత్యక్షమైన దొంగనోట్లు

**భద్రాద్రి కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామంలో దొంగ నోట్ల ప్రత్యక్షంతో కలకలం రేగింది..లచ్చాపురం గ్రామ శివారులోని కోర్రాజుల చెరువులో విసిరేసినట్టుగా ఉన్న 500 రూపాయలుగా ముద్రితమైన దాదాపు 50కి పైగా నోట్లు ప్రత్యక్షమవడంతో గ్రామస్తులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. నిన్న అశ్వారావుపేట పోలీసులు దొంగ నోట్లు చెలామణి చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేయగా, వారిలో ఇద్దరిదీ ఇదే ప్రాంతం కావడంతో ఇప్పుడు ఈ దొంగ నోట్ల వ్యవహారానికి ప్రాముఖ్యత ఏర్పడింది..ఇద్దరు నిందితులు అరెస్టు కావడంతో తాము కూడా అరెస్టు అవుతామన్నా భయంతోనే ఎవరో ఇలా పడవేసి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గిరిజన ప్రాంతం కావడంతో అమాయక ప్రజలు చిరు వ్యాపారులు లక్ష్యంగా సాగుతున్న ఈ దందాలో గ్రామంలో ఇంకా ఎంతమంది ఉన్నారు అనే అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..చెరువులో నోట్లు ప్రత్యక్షమైయనే సమాచారం అందుకున్న దమ్మపేట పోలీసులు నోట్లను స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు..

## తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులకు రూ.1,000 కోట్లు

**హైదరాబాద్,** తెలంగాణ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు శుభవార్తను అందించింది. వారి బకాయిల కోసం వెయ్యి కోట్ల రూపాయలను విడుదల చేసింది. గత సంవత్సరం అక్టోబర్ వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను క్లియర్ చేసింది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులో జాప్యంపై ఇటీవల హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.రూ.1000 కోట్ల నిధులను విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రిటైర్డ్ ఉద్యోగుల, జీపీఎఫ్ బకాయిలను ప్రభుత్వం పూర్తిగా క్లియర్ చేసింది. 2025 అక్టోబర్ వరకు ఉన్న అన్ని బకాయిలను ఒకేసారి విడుదల చేసింది.ఈ బకాయిల విడుదలతో పాటు భవిష్యత్తులో చెల్లింపుల ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రతి నెలా చేసే చెల్లింపుల పరిమితిని మరో రూ.1,000 కోట్లకు పెంచుతూ ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. దీనితో ఉద్యోగులకు సంబంధించిన క్లెయిమ్స్, బిల్లులు ఇకపై పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యే వీలుంటుంది.

## ముడి చమురు ధరలతో ఇన్వెస్టర్లలో ఆందోళన

**- సెన్సెక్స్ 609 పాయింట్లు, నిఫ్టీ 181 పాయింట్లు వృద్ధి**

ముంబై, ఏప్రిల్ 29దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. అయితే, రోజంతా కొనసాగిన ఉత్సాహం చివరి గంటలో ఆవిరైంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సూచీలు వెనక్కి తగ్గాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 609.45 పాయింట్ల లాభంతో 77,496.36 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 181.95 పాయింట్లు పెరిగి 24,177.65 వద్ద ముగిసింది.అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు నిలిచిపోవడం, మే 1 నుంచి ఒపెక్ కూటమి నుంచి వైదొలగుతున్నట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రకటించడంతో సరఫరాపై ఆందోళనలు పెరిగాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 3 శాతానికి పైగా పెరిగి బ్యారెల్‌కు 114.60 డాలర్లకు చేరింది. ఈ పరిణామం మార్కెట్ల జోరుకు బ్రేకులు వేసింది.టెక్నికల్ గా చూస్తే, నిఫ్టీకి 24,200 వద్ద కీలక నిరోధకం ఉందని, ఒకవేళ సూచీ కిందకు వస్తే 24,000-24,100 స్థాయి మద్దతుగా నిలుస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.సూచీలు చివరి గంటలో వెనక్కి తగ్గినప్పటికీ ఐటీసీ, టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ వంటి హెవీవెయిట్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్లు లాభాల్లో ముగియగలిగాయి. బ్రాడర్ మార్కెట్లు మిశ్రమంగా స్పందించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ స్వల్పంగా నష్టపోగా, స్మాల్‌క్యాప్ సూచీ 0.65 శాతం లాభపడింది.రంగాల వారీగా చూస్తే ఎఫ్ఎంసీజీ, రియల్టీ షేర్లు రాణించగా, కన్‌స్ట్రక్షన్ డ్యూరబుల్, మీడియా రంగాల సూచీలు నష్టపోయాయి. పెరుగుతున్న చమురు ధరలు, అమెరికా ఫెడ్ పాలసీ నిర్ణయం వంటి అంశాలు సమీప భవిష్యత్తులో మార్కెట్లపై ప్రభావం చూపవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## సిద్ధిపేట పోలీస్ విభాగంలో క్రమశిక్షణే ప్రధానం

**- సీపీ రష్మి పెరుమాళ్**



**సిద్ధిపేట** సిద్ధిపేట పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమంపని ప్రదేశాల్లో వేధింపులను ఏమాత్రం సహించంమహిళా హక్కులు, చట్టాలపై అవగాహన.సిద్ధిపేట పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో జెండర్ సెన్సిటైజేషన్ లింగ వివక్షత-వగాహన అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో 'షీ టీమ్స్'ఆధ్వర్యంలో మహిళల భద్రత, రక్షణపై రూపొందించిన పలు అవగాహన వీడియోలను ప్రదర్శించారు. అనంతరం మహిళా పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ.సమాజంలో మరియు పని ప్రదేశాల్లో లింగ సమానత్వం ఎంత ముఖ్యమో వివరించారు.ఈ సందర్భంగా హాజరైన న్యాయవాది రియాజుద్దీన్ మాట్లాడుతూ. పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేధింపులకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలు, మహిళా హక్కులు పై సమగ్ర అవగాహన కల్పించారు.ముఖ్య అతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ. పోలీస్ విభాగం అత్యంత క్రమశిక్షణతో కూడిన విభాగం. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణను పాటించాలి. పని ప్రదేశాల్లో మహిళా సిబ్బంది పట్ల వేధింపులను ఏమాత్రం సహించబోమని,ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తోటి సిబ్బందితో మాట్లాడేటప్పుడు ఎంతో మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించాలి. విధి నిర్వహణలో ఒకరిపై ఒకరు అనుచిత వ్యాఖ్యలు చేయకూడదు. బాధితులు ఎవరైనా తమ సమస్యను చెప్పుకోవడానికి ముందుగా పోలీస్ స్టేషన్‌కే వస్తారు. కాబట్టి ప్రజలతో మరియు తోటి సిబ్బందితో ఎలా ప్రవర్తించాలో ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలి. పోలీస్ ఫోర్స్ అంతా ఒకే కుటుంబంలా, ఐక్యతతో పనిచేయాలి. మనం ధరించే యూనిఫాం పట్ల విధేయతతో ఉంటూ, గౌరవప్రదంగా బాధ్యతలు నిర్వర్తించాలి. చివరగా, స్టేషన్‌కు వచ్చే మహిళా ఫిర్యాదుదారులతో సానుభూతితో,గౌరవంగా మాట్లాడాలని మరియు వృత్తిపరమైన విలువలను కాపాడాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎవరూ కూడా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, జూదం వంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడకూడదని సూచించారు. అనంతరం సీపీ రష్మీ పెరుమాళ్ పోలీస్ సిబ్బందితో నేరుగా ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న సవాళు, వ్యక్తిగత ఇబ్బందుల గురించి ఆరా తీశారు. సిబ్బంది సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇస్తూనే, వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించడంలో రాజీ పడకూడదని సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే నిస్సంకోచంగా పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎ ఆర్ సుభాష్ చంద్రబోస్, ఏసిపి రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు , ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల ఆశీస్సులతో గ్రామాభివృద్ధి

**- చొప్పదండి ఎమ్మెల్యే : డా. మేడిపల్లి సత్యం**



**గంగాధర (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా, గంగాధర మండలం,వెంకటాయపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అర్చకులు,గ్రామ పెద్దలు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రతిష్ఠించిన శ్రీ సీతారామ చంద్రమూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వలన సామాజిక ఐక్యత బలపడటంతో పాటు ప్రశాంత వాతావరణం నెలకొంటుందని అన్నారు. శ్రీ సీతారాముల అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంకిడి సంధ్య - రామచంద్ర రెడ్డి, ఎస్సై వంశీ క్రిష్ణ, మాజీ సర్పంచ్ ఉప్పుగండ్ల రామ్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రామాయంపేట్‌లో విద్యార్థులకు

# సైబర్, డ్రగ్స్‌పై అవగాహన

**- సైబర్, డ్రగ్స్‌పై పోరులో విద్యార్థులే ముందుండాలి**

**- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రామాయంపేట్ పట్టణ పరిధిలో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, డిజిటల్ లావాదేవీల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, ఈ-మెయిల్స్, లింక్‌లను నమ్మవద్దని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ వంటి గోప్యమైన వివరాలను ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.
అదేవిధంగా యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల వ్యాప్తి పెరుగుతోందని అన్నారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు ప్రమాదంలో పడతాయని తెలిపారు. చెడు స్నేహితుల ప్రభావానికి లోనుకాకుండా, తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని, తప్పుడు ప్రచారాలు, అసభ్యకర పోస్టులు, నకిలీ అకౌంట్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. అనుమానాస్పద సంఘటనలు గమనించినా, మత్తు పదార్థాల విక్రయాలపై సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్ఐ బాలరాజు, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్చారం మండలం వ్యాప్తంగా

# పదవ తరగతి పరీక్ష ఫలితాలు

**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండల వ్యాప్తంగా 11 పాఠశాలలకు గాను 237 మంది బాలురు మరియు 337 మంది బాలికలు మొత్తం 574 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవ్వగా, 232 మంది బాలురు 336 మంది బాలికలు మొత్తం 568 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా 11 పాఠశాలకు గాను ఎనిమిది పాఠశాలలు 100కు 100% ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొదటి ర్యాంకు సాధించిన స్పందన (576) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేట విద్యార్థిని మండల విద్యాధికారి అభినందించారు. అదేవిధంగా మండలంలో వంద శాతం ముత్తిరిత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**- జాగిర్యాల్ గ్రామ సర్పంచ్ : గడల ప్రసాద్**

**- నూతన తహశీల్దార్ కిరణ్ కుమార్ కు ప్రజాప్రతినిధుల ఘన సన్మానం - శుభాకాంక్షలు**



**భీంగల్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా,భీంగల్ మండలంలో నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్‌ను బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాగిర్యాల్ సర్పంచ్ గడల ప్రసాద్ మాట్లాడుతూ, "మండల అభివృద్ధికి తహశీల్దార్ సునీల్ కుమార్ సమర్థవంతంగా పనిచేస్తారని ఆశిస్తున్నాం. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నాం" అన్నారు. అలాగే నూతన తహశీల్దార్ కు నాయకుల పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విడీసీ సభ్యులు శ్రీనివాస్, గోపి,రమేష్,గంగారెడ్డి, హనుమాండ్లు,దామోదర్, మోహన్,కళ్యాణ్,చింటూ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.ం

# మంథని అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు

- ప్రజల్లో మంచి పేరు వస్తుందనీ చూసి ఓర్వలేక ప్రతి పక్షలా విమర్శలు. - అభివృద్ధి ని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తే ఊరుకోం
- శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి పనులు ప్రతిపక్ష నాయకుల కండ్లకు కనబడటం లేదా
- కొత్త మున్సిపల్ భవనం - 50 పడకల ఆసుపత్రి - ఫోర్ లైన్స్ రోడ్ వెడల్పు
- ఆర్డీవో ఆఫీస్ స్థానంలో కట్టే కొత్త భవనం - మంథని వ్యాపార అభివృద్ధి కోసమే రోడ్డు నిర్మాణం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్. - ప్రతిపక్షానివి నిరాధార విమర్శలు
- రైతులను నిండా ముంచిన ఘనత మీదే





**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణాన్ని వ్యాపార కేంద్రంగా మార్చే లక్ష్యంతోనే ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులను చేపట్టిందని కాంగ్రెస్ నాయకుడు సెగ్గం రాజేష్ స్పష్టం చేశారు. బుధవారం మంథని గంగా ఒడ్డున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు విస్తరణ ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, పట్టణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన వివరించారు.

### రైతుల రక్తం తాగింది మీరు.. న్యాయం చేస్తోంది మేము.

గత ప్రభుత్వ తీరుపై సెగ్గం రాజేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రైతులను నిలువునా ముంచిన ఘనత మీదే. తక్కువ పరిహారం ఇచ్చి, అర్ధరాత్రి వేళ మెగా కంపెనీ పేరిట రిజిస్ట్రేషన్లు చేయించి రైతుల కడుపు కొట్టారు" అని విమర్శించారు. దానికి భిన్నంగా, ప్రస్తుత ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇస్తున్న రైతులకు మార్కెట్ విలువ కంటే ఎనిమిది నుండి పది రెట్లు ఎక్కువ పరిహారం చెల్లిస్తోందని ఆయన గుర్తు చేశారు. గంగపై నిర్మిస్తున్న బ్రిడ్జి మరియు ఈ నూతన రోడ్డు పూర్తయితే మంథని పట్టణం వ్యాపారపరంగా అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.
ఒకరి లాభం - అందరి ప్రగతిరోడ్డు నిర్మాణం వల్ల ఒకరు లాభపడితే మరొకరికి నష్టం జరుగుతుందనే దుష్ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. అభివృద్ధి అనేది అందరి కోసం జరుగుతోందని, మొత్తం పట్టణ ప్రగతిని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. నిరాధార విమర్శలు చేస్తే ఊరుకోముప్రతిపక్షాలకు రాజేష్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. "ప్రజా ప్రయోజనాల కోసం ప్రతిపక్షం ఇచ్చే ఏ మంచి సూచననైనా ప్రభుత్వం స్వాగతిస్తుంది. కానీ, అదే పనిగా నిరాధార విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే సహించేది లేదు" అని స్పష్టం చేశారు. మంథని పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రగతి చక్రం ఆగదని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల పురుషోత్తంరెడ్డి, నరేడ్ల ఓదెలు, , పెరవేనీ లింగయ్య యాదవ్, వేల్పుల రాజు, పాపారావు, ఐలీ శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, మంథని రాకేష్, పెంటరీ రాజు, కాశిపేట బాపూ,ఉదరీ ఓదెలు, డిగంబర్, ఉట్ల అనిల్ రెడ్డి దొనగోర్ల శ్రీనివాస్, గోవిందుల రమేష్, ఇందారపు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**- అన్ని ఎజెండాలకు గ్రీన్ సిగ్నల్**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షత వహించగా,మున్సిపల్ కమిషనర్ కే. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా మొత్తం 34 అంశాలు సమావేశంలో ప్రవేశపెట్టగా, వాటన్నింటినీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. సమావేశానికి వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు హాజరై వివిధ అంశాలపై చర్చించారు.


## శ్రీధర్ బాబు ఆశీస్సులతో

# పేదవాళ్ల కళ్ళలో ఆనందం

**- గృహప్రవేశముతో సహకారమైన సొంతింటి కల.**

**- కాంగ్రెస్ పాలనలో పేదవాడికి ఎంతో ఆనందం**

**- ఇందిరమ్మ ఇండ్లతో కొత్తగాచిగురిస్తున్న ఆశలు.**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలంలోనూతన గృహప్రవేశం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన వీరగోని సంతోష్ కి మన నాయకులు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది ఇలాంటి పేద వాళ్లకు సాయం చేయడంలో ఎంతో ఆనందం ఉందని శ్రీధర్ బాబు కొనియాడారు ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి వారి ఆశను నెరవేర్చే కార్యక్రమంలో మా నాన్న ఆశయ సాధనలో వెనుకాడేది లేదని శ్రీధర్ బాబు తెలియజేసినారు శ్రీపాదరావు ఆశయ సాధన కోసం ముందుకు నడిచే కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఎదుర్కొని వాటిని పూర్తి చేస్తామని శీను బాబు తెలియజేసినారు ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకోవడం ఆనందంగా ఉందని వారి కళ్ళలో ఆనందం చూడడానికి కొత్త ఆశలు నెరవేరినట్టుగా ఉందని బాలాజీ పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు. లక్కం ప్రభాకర్, ఆకోజ్ అశోక్, మూగ రవీందర్. వీరగోని తిరుపతి గౌడ్, వార్డు సభ్యులు వీరగోని అంజి, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబటి కుమార్ యాదవ్, వీరగోని అనిల్ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.



# గజ్వేల్‌లో భూ వివాదం కేసు

**- నలుగురికి జరిమానా విధించిన కోర్టు**




**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)** గజ్వేల్ మండలంలో భూ వివాదం నేపథ్యంలో జరిగిన దాడి కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఓ కుటుంబంపై దాడికి పాల్పడిన నలుగురు నిందితులను దోషులుగా తేల్చి జరిమానా విధించింది.

**కేసు నేపథ్యం:** ధాతర్‌పల్లి గ్రామానికి చెందిన జాంగితి నరసింలు కుటుంబం తమ వ్యవసాయ భూమికి వెళ్లే దారి విషయంలో అక్కారం గ్రామానికి చెందిన గౌళికారి జనార్దన్ కుటుంబంతో వివాదం ఎదుర్కొంటోంది. గతంలో అమ్మిన భూమికి సంబంధించిన దారిని ఆక్రమించి కంచె వేసినట్లు బాధితులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వివాదం పరిష్కారం కోసం 17-06-2015న జనార్దన్ ఇంటికి వెళ్లిన నరసింలు, రమేష్‌లపై నిందితులు కర్రలతో దాడి చేయడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదుతో గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**నిందితులు:**
గౌళికారి జనార్దన్ (58)
గౌళికారి పద్మ (52)
గౌళికారి రాజు (32)
గౌళికారి రాకేష్ ఏ రాకీ (29)

**కోర్టు తీర్పు:** కేసును విచారించిన గజ్వేల్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి మూల స్వాతి గారు, నిందితుల నేరాన్ని నిర్ధారించి ప్రతి ఒక్కరికి ?1,000 చొప్పున, మొత్తం ?4,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ తీర్పుతో భూ వివాదాల నేపథ్యంలో హింసకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని కోర్టు స్పష్టం చేసినట్లైంది.

# జర్నలిస్టు హత్యపై తీవ్ర ఆగ్రహం

**- నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి**

**కౌతాళం** ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా వీ.కోట ఆంధ్రజ్యోతి రిపోర్టర్



జగన్మోహన్ రెడ్డి హత్యకు నిరసనగా ఎమ్మార్వో రవిచంద్రకు వినతిపత్రం అందజేశారు. శ్రీగంధం మాఫియా పై వార్తలు రాసినందుకే ఈ హత్య జరిగిందని, నిజాన్ని నిర్భయంగా రాసిన జర్నలిస్టును రౌడీషీటర్ హత్య చేయడం తీవ్రంగా ఖండనీయమని ఏపీయూడబ్ల్యూజే నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే కౌతాళం మండల అధ్యక్షులు అంజి మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతను నిర్వర్తిస్తున్న వారిపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. చిత్తూరు జిల్లా వీ.కోట ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి హత్య అత్యంత దారుణమని, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు అంజి, ప్రధాన కార్యదర్శి కాకం రామాంజిని, సలహాదారులు మహమ్మద్, గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు, సీనియర్ నాయకులు ఆరిఫ్, తాలూకా సహాయ కార్యదర్శి ముదుకప్ప, కోశాధికారి అనిల్, ఆర్గనైజర్ కార్యదర్శి బలరాం, ఉపాధ్యక్షులు రాముడు, ముక్తార్ భాష, ఫరూక్,సహాయ కార్యదర్శిని హుసేని, సభ్యులు ఖాదర్ భాష, కాసిం తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు జాగాలో సర్కార్ పనులు:ఎడ్ల సుధాకర్

- ప్రజాధనం 8:5 కోట్ల రూపాయలు పెంటపాలు, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్న ఒకే ఒక్కడు
- ఏడాది క్రితం కోర్టు నుంచి స్టేటస్కో ఉన్నప్పటికీ సర్కార్ పనులు చేయడం కోర్టు ధిక్కారమే
- ఎడ్ల సుధాకర్ హౌస్ అరెస్టు, బతుకమ్మ కుంటలో బ్యూటిఫికేషన్ పేరుతో నిరంతరం పనులు
- ప్రైవేట్ ఇలాకాలో "హైడ్రా"
- పెత్తనం ఏంటి.? వాస్తవాలు సమాధి చేస్తూ ప్రజలను ప్రజలను బురిడీ కొట్టిస్తున్న అధికారులు:బిఆర్ఎస్ నేత

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది.ఆరు గ్యారంటీల్లో కొన్ని అడ్రస్ లేదు.హైద్రాబాద్ మహానగరంలో పేదవాడి పై "హైడ్రా"పిడుగు.అన్ని విభాగంలో అభాగ్యుల సంఖ్య చాంతాడంత పెరిగిందని అంబర్పేట్ బిఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్ నిన్న విలేకరుల సమావేశంలో సర్కార్ పై ధ్వజమెత్తారు.అంబర్ పేట్ బతుకమ్మ కుంట స్థలం మాది దానిపై హైకోర్టు స్టేటస్కో ఆర్డర్ ఉన్న తర్వాత కూడా దానిలో బతుకమ్మ కుంట పార్క్ పేరుతో అభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం 8 కోట్ల రూపాయలు మంజూరు చేసింది.ఏ ప్రాతిపదికన సాంక్షన్ చేశారు.ఇది పూర్తిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే తప్పే మరేమీ కాదని అంబర్పేట్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు, బతుకమ్మ కుంటస్థల యజమాని ఎడ్ల సుధాకర్ మండిపడ్డారు.ఈ మేరకు అంబర్పేట్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ బతుకమ్మ కుంటలో ఆయన స్థలం పై 2024 లో హైడ్రా నన్ను హౌస్ అరెస్ట్ చేసి ఆ స్థలంలోనికి ప్రవేశించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయం పైన ఎడ్ల సుధాకర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించి జూన్ 12.2025 తేదీన హైకోర్టు నుంచి స్టేటస్కో తీసుకోవడం జరిగిందని వివరించారు.కోర్టు ఆర్డర్ ను కూడా అధికారులు ధిక్కరించి ఆ స్థలంలో బతుకమ్మ కుంట పేరుతో పార్కును అభివృద్ధి చేసి 8 కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారు.దీని వెనకాల మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు హస్తం ఉందని,అదిగాక ఇటు ప్రజలను,అటు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాడని మండిపడ్డారు.దానికి తోడు మొన్న బిజెపి నాయకులతో కలిసి అదే స్థలంలో ధర్నా చేపట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.దీనిపై ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా కూడా ఫలితం లేకుండా పోయింది.కాబట్టి ఎనిమిది కోట్ల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిన హైడ్రా కమిషన్ రంగనాథ నుండే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.ప్రభుత్వం న్యాయస్థానాలను గౌరవించాల్సింది పోయి ఆగౌరవ పరచడం చాలా బాధాకరం.ఏది ఏమైనా ప్రజలు మొత్తం గమనిస్తున్నారని ఎడ్ల సుధాకర్ పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో హైడ్రా పనితీరు పై పలువురు తప్పుబట్టారు.భవిష్యత్తులో హైడ్రా చేసిన పనులు ఒక్కోక్కటిగా వెలుగులోకి వస్తాయని, రేపు రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అప్పుడు అధికారంగా అమల్లో ఉన్న హైడ్రా నీ



ఎత్తివేస్తారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# 'టింకు"జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యుడు మల్లారెడ్డికి దత్తపుత్రుడుగా అత్యంత సన్నిహితంగా మలిగే ప్రధాన అనుచరుడు టింకు గౌడ్ జన్మదిన వేడుకలు బోయిన్ పల్లిలోని ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు మేడ్చల్ శాసనసభ్యుడు, మాజీ కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి హాజరై టింకును ఆశీర్వదించి,బర్త్ డే బాయ్ తో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేద మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని మల్లారెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు.అనంతరం పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు టింకు అభిమానులు ఆయన కార్యాలయానికి చేరుకొని జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి బొకేలు అందజేశారు.



### మల్లారెడ్డి నా దైవం, రాజకీయ గురువు:టింకు గౌడ్..

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి రాజకీయ అరంగ్రేటం నుండి అత్యంత సన్నిహితంగా మెలుగుతూ ఆయన బాగోగులు ఆయన రాజకీయ ఎదుగుదలకు పక్కనే ఉండి ప్రోత్సాహాన్ని అందిస్తున్న వ్యక్తిగా టింకు గౌడ్ నిలిచారు. తొలిసారి తెలుగుదేశం పార్టీ నుండి మల్కాజిగిరి ఎంపీగా ఎన్నికైన మల్లారెడ్డికి వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో మీటింగులు, సామాజిక భవనాల్లో వేదికను అలంకరించే సెట్టింగులు ఏర్పాటు చేయడంలో టింకు పాత్ర కీలకమని చెప్పాలి.తనదైన శైలిలో యువతను మహిళలను రాజకీయంగా ఉన్నత స్థితికి తీసుకురావాలని భావించి మల్లారెడ్డి ద్వారా అనేకమందికి రాజకీయ మార్గాన్ని సుగమం చేశాడు. అనంతరం మల్లారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ అనేక సమయాలలో ఆయన వెన్నంటే నడుస్తూ దత్తపుత్రుడుగా పేరు తెచ్చుకున్నాడు.మల్లారెడ్డి రాజకీయ క్షేత్రంలోకి వచ్చి 12 ఏళ్లు గడుస్తున్నా నేపథ్యంలో ఆయనకు నమ్మిన బంటుగా అన్ని విధాల టింకు తన నమ్మకాన్ని రెట్టింపు చేసుకున్నాడు.

### మల్లన్నకు దత్త పుత్రుడుతో కలిసి ముగ్గురు కొడుకులు..

ఈ సందర్భంగా టింకు తన దత్తపుత్రుడుగా ప్రకటించిన మల్లారెడ్డి ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. గత కొన్ని సంవత్సరాలుగా బోయిన్ పల్లి వేదికగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ రాష్ట్రంలో పేరు మోసిన గొప్ప రాజకీయ ఆర్థిక సామాజిక పలుకుబడి ఉన్న నాయకులను ఆహ్వానించి గొప్ప సెట్టింగులతో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆయన ప్రత్యేకతను మరోసారి చాటింది. ప్రతి ఏటా నిర్వహించే అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు టింకు జీవితంలో గొప్ప మార్పులు తీసుకువచ్చాయని చెప్పొచ్చు. నవరాత్రులు అమ్మవారి పూజ కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అమ్మవారి ఊరేగింపు ప్రతి ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

### సంక్రాంతికి పసి హృదయాలను దోచే కానుకలు..

ఇదే కాకుండా టింకు గౌడ్ ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా మల్లారెడ్డి చేతుల మీదుగా బోయిన్ పల్లిలో చిన్నారులకు పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు సంక్రాంతి సెట్టింగ్లు ఏర్పాటు చేసి సంక్రాంతి శోభను ఉట్టిపడేలా చేస్తున్న కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరింపజేస్తున్నాయి. శివరాత్రి ప్రత్యేక పూజలు ప్రతిరోజు దేవతామూర్తుల దర్శనంతో టింకు ఆధ్యాత్మిక శక్తినికూడగట్టుకుంటున్నాడు. మల్లారెడ్డి జన్మదిన వేడుకలు, ఇటీవల నిర్వహించిన 50వ మల్లారెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ వేడుకలను దగ్గరుండి అన్ని పనులు చూసుకుంటూ వారి వివాహాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన పేరును టింకు సంపాదించుకున్నాడు. వేసవికాలంలో చిన్నారులకు క్రికెట్ కిట్లు అందించడం వారికి ప్రోత్సాహాన్ని కల్పించడం కూడా చేస్తున్నారు.ప్రతి పండుగ వేళ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలతో ఆయన ఎల్లప్పుడూ ప్రజలలో తనదైన గుర్తింపును తెచ్చుకుంటున్నాడు.

### బోయిన్ పల్లి చౌరస్తాలో రాజకీయ నాయకులు, సెలబ్రిటీలతో టింకు గౌడ్ హోర్డింగ్లు..

బోయిన్ పల్లి ప్రాంతంలో ప్రధాన రహదారుల పై హోర్డింగులలో టింకు గౌడ్ పేరుతో వెలిసే ఫ్లెక్సీలు మరొక అద్భుతమని చెప్పాలి. ప్రతి పండుగకు ప్రతి సందర్భం ని పురస్కరించుకొని మల్లారెడ్డి ఆశీస్సులతో ఆయన ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు అందరినీ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సామాజిక మాధ్యమాలలో సైతం ఆయనకు ఫాలోవర్లను పెంచాయి.గణపతి ఉత్సవాలు,నవరాత్రి ఉత్సవాలు,ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు రాజకీయ కార్యక్రమాలలో ఫ్లెక్సీలు బ్యానర్లు వెలుస్తున్నాయి.

### మల్లన్న ఆశీస్సులు టింకు గౌడ్కు పునాదులు కావాలి..

మల్లారెడ్డి విద్యాసంస్థలలో కూడా టింకు తనదైన ముద్ర వేసుకున్నారు.
మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో అత్యంత సన్నిహితంగా మెలుగుతూ పేద విద్యార్థులకు విద్యా విషయంలో చేయూత అందిస్తూ మల్లారెడ్డి విద్యాసంస్థలలో వారికి అవకాశం కల్పించడంలో ఆయన పాత్ర కీలకమని చెప్పాలి.గత కొన్ని సంవత్సరాలుగా మల్లారెడ్డి తో ప్రయాణం చేస్తూ ఆయన అడుగుజాడలలో నడుస్తున్న టింకు భవిష్యత్తులో ఉన్నత రాజకీయ శిఖరాలు చేరుకోవాలని మల్లారెడ్డి పలుమార్లు ఆయనను ఆశీర్వదించడం ఆయనను వెన్ను తట్టి ప్రోత్సహించడం వారి మధ్య ఉన్న సహృద్భావ బంధానికి ప్రతీక అని చెప్పకనే చెబుతున్నాయి కొన్ని విషయాలు.ఏదేమైనా బర్త్ డే బాయ్ భవిష్యత్తులో ఉన్నతమైన కెరీర్ లో ఉండాలని ఆయన సన్నిహితులు కోరుకుంటున్నారు.

# చర్చల పేరుతో కాలయాపన చేస్తున్న యజమానులు

- కూలి పెంచే వరకు సమ్మె కొనసాగింపు - సీఐటీయూ పవర్ లూం వర్కర్స్ యూనియన్ జిల్లాధ్యక్షులు : కోడం రమణ హెచ్చరిక

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిలో పనిచేస్తున్న పవర్లూమ్, వార్పిన్, వైపని కార్మికుల సమ్మె బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఏప్రిల్ 27న ప్రారంభమైన ఈ సమ్మెలో భాగంగా కార్మికులు చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, యజమానులు తక్షణమే కూలీ పెంపు పై ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ ఏడీకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ, పాలిస్టర్ వంచే పనికి సరైన కూలీ ఇవ్వాలని కార్మికులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ, యజమానులు చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా కార్మిక శాఖ అధికారులు, చేనేత జౌళి శాఖ అధికారుల సమక్షంలో సమ్మెకు వెళ్లకుండానే కూలీ పెంపు ఒప్పందం చేస్తామని చెప్పిన యజమానులు, ఇప్పుడు మాట తప్పుతున్నారని విమర్శించారు.ఇప్పటికైనా యజమానులు స్పందించి కూలీ పెంపు పై స్పష్టమైన నిర్ణయం తీసుకొని ఒప్పందం చేయాలని, లేకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్, వార్పిన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరిమల్ల సత్యం, ఉడత రవి, వైపని వర్కర్స్ యూనియన్ నాయకులు కుమ్మరి కుంట కిషన్, ఎక్కల్ దేవి జగదీష్,



పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సబ్బని చంద్రకాంత్, భాస శ్రీధర్, గడ్డం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటలక్ష్మీ సేవలకు గుర్తింపు

- సూపర్వైజర్ గా పదోన్నతి
- తోటి ఉద్యోగుల హర్షం - శుభాకాంక్షలు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సీనియర్ అసిస్టెంట్గా సేవలందిస్తున్న మూడపెల్లి వెంకటలక్ష్మికి పదోన్నతి లభించింది. ఆమెను పర్యవేక్షకురాలిగా (సూపర్వైజర్) ప్రమోట్ చేస్తూ దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి (ఈఓ) రమాదేవి బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వెంకటలక్ష్మిని సహోద్యోగులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## నీలోజిపల్లిలో వరిధాన్యం

# కొనుగోలు కేంద్రం ప్రారంభం

- పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగాలి
- గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామంలో బుధవారం ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నేత అనుముల భాస్కర్ పాలకవర్గం సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అనుముల భాస్కర్ మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ నేరుగా కొనుగోలు చేయడం ద్వారా రైతులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా సాగేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

# విజయాలు ఉన్నత భవిష్యత్తుకు నాంది

- భాజపా కరీంనగర్ జిల్లా సీనియర్ నేత : అనుమల్ల చంద్రమౌళి
- ఎస్సెస్సీ టాపర్లకు అభినందనలు తెలిపిన అనుమల్ల చంద్రమౌళి



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లాలోని జెడ్పీహెచ్ఎస్,మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలతో పాటు వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను భాజపా కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు,కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి అభినందించారు.విద్యార్థుల విజయంలో వారి క్రమశిక్షణ, కృషి కీలకమని పేర్కొన్న ఆయన, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్రను కొనియాడారు.ఈ విజయాలను ఆరంభంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

## మండలంలో పదవ తరగతి టాపర్లకు

# బీజేపీ నేత అభినందనలు

- విద్యార్థుల విజయానికి కృషి, క్రమశిక్షణే కారణం
- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని జెడ్పీహెచ్ఎస్, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలతో పాటు వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు,విద్యార్థినులను బీజేపీ బోయినిపల్లి మండలాధ్యక్షులు ఎడపల్లి పరశురాం అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల అంకితభావం, క్రమశిక్షణ, నిరంతర శ్రమే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి విజయాలను ఆరంభంగా తీసుకొని విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తమ ప్రతిభతో సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు.

# దూరదర్శిని' సినిమా కలిపింది ఇద్దరిని



సువిక్షిత్, గీతికా రతన్ జంటగా ఓ యదార్థ సంఘటన ఆధారంగా రూపొందుతోన్న ఫీల్‌గుడ్ లవ్ ఎంటర్‌టైనర్ 'దూరదర్శిని'. కలిపింది ఇద్దరిని ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకత్వంలో వారాహ మూవీ మేకర్స్ పతాకంపై జయ శంకర్ రెడ్డి.ఎం, పాటిమీది సంతోష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అన్ని పనులను పూర్తిచేసుకున్న ఈ చిత్రం మే 15న విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం చిత్రలహరి మీట్‌ను బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగాజెమిని సురేష్ మాట్లాడుతూ " చాలా ఒడిదుడుకులు దాటుకుని ఫైనల్‌గా రిలీజ్ డేట్‌కు వచ్చింది. మే 15న మీ మనసు అనే యాంటినాను దూరదర్శని వైపుకు త్రిప్పండి. మీ మనసులను హత్తుకునే సినిమా ఇది. ఈ సినిమా అందరికి మంచి పేరును తెస్తుంది. నాకు ఈ సినిమాలో డిఫరెంట్ పాత్రను ఇచ్చారు. తప్పకుండా అందరి పాత్రలతో పాటు నా పాత్ర కూడా అందరికి నచ్చుతుంది. ఇది మన ఇంటి పెరుగన్నం లాంటి సినిమా. అందరూ పల్లెటూరులో విహరించిన అనుభూతి కలుగుతుంది. అందరికి పాత జ్ఞాపకాలు గుర్తుకుతెస్తుంది' అన్నారు.దర్శకుడు కార్తికేయ మాట్లాడుతూ " అందరూ ఇది కేవలం లవ్‌స్టోరీ అనుకుంటున్నారు. కానీ ఈ చిత్రంలో తల్లిదండ్రులకు, యూత్‌కు, సమాజానికి నచ్చే అంశాలు ఉన్నాయి. అందరికి 90వ దశకం రోజులను గుర్తకు తెస్తుంది. అందరూ చిత్రలహరి ప్రోగ్రామ్ కోసం వేచి చూసిన రోజులు గుర్తుకు వస్తాయి. ఈ సినిమాలో మంచి ఎమోషన్ ఉంది. అందరి హృదయాలను హత్తుకుంటుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరికి వాళ్ల గోల్డెన్ డేస్‌లోకి తీసుకవెళుతుంది. సువిక్షిత్‌కు హీరోగా మంచి పేరును తీసుకొస్తుంది. ప్రముఖ వ్యక్తులు మా సినిమాను విడుదల చేయడం ఆనందంగా ఉంది. అందరూ మే 15న విడుదలవుతున్న మాసినిమాను ఆదరించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ సినిమా పతాక సన్నివేశాలు అందర్ని ఆలోచింపజేస్తాయి. సినిమా చూసిన వచ్చిన తరువాత ఆ ఫీల్ మిమ్ములను వదిలివెళ్లదు' అన్నారు.హీరోయిన్ గీతికాదాస్ మాట్లాడుతూ " ఎంతో ఇష్టపడి చేసిన సినిమా ఇది. తప్పకుండా అందరి హృదయాలను మెలిపెడుతుంది. ఈ సమ్మర్‌లో చాలా కూల్ సినిమా ఇది. ఇలాంటి ప్రేమకథలు చాలా అరుదుగా వస్తాయి. తప్పకుండా తెలుగు ప్రేక్షకులకు ఈసినిమా నచ్చుతుంది' అన్నారు.హీరో సువిక్షిత్ మాట్లాడుతూ " అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేస్తున్నప్పుడు ఓ పెద్దాయన బిక్షాటన చేస్తూ కనిపించాడు. ఆయనతో మాట్లాడినప్పుడు ఆయన చెప్పిన లైఫ్ స్టోరియే సినిమా ఇది. ఆయన సొంత కొడుకు వల్ల ఆ పెద్దాయన బిక్షాటన చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది అనేది ఈ కథ. యదార్థ సంఘటన చుట్టు అల్లుకున్న కథ ఇది. ఈ సినిమా చూసి ఎడవకుండా ఉన్నా వాళ్ల లైఫ్‌ను నేను సెటిల్ చేస్తాను. దూరదర్శిని ఓ జంటను ఎలా కలిపింది అనేది కథ. ఇప్పుడు ఈ కథ గురించి చెబుతున్న నేను ఎమోషన్ అవుతాను. ఓ తండ్రికి మానసిక పరిస్థితి ఎందుకు అలా అయ్యింది? కొడుకు వల్ల బిక్షాటన ఎందుకు చేయాల్సిన వచ్చింది? అనేది ఈ చిత్ర కథ. ఈ సినిమా టికెట్‌తో పాటు ఖర్చీఫ్ కూడా ఫ్రీగా ఇస్తాం. ఎందుకు ఈ సినిమా చూసి ఎడ్వకుండాఎవరూ ఉండలేరు' అన్నారు.లావణ్య రెడ్డి మాట్లాడుతూ ఈ సినిమా అందరికి థియేటర్‌లో మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. గోదావరి నేపథ్యంలో సాగే అందమైన ప్రేమకథ ఇది. మీరు తప్పనిసరిగా ఎంటర్‌టైన్ అవుతారు. ఓ ఫీల్‌గుడ్ ప్రేమకథను చూసిన అనుభూతి కలుగుతుంది' అన్నారు. ఈ సమావేశంలో నటుడు కిట్టయ్య, తేజ,బాలరాజు పాల్గొన్నారు.

# విలేకరి ప్రశ్నతో కన్నీటి పర్యంతమైన పాయల్ రాజ్ పుత్..



'ఆర్ఎక్స్ 100' ఫేమ్ పాయల్ రాజ్‌పుత్ ఓ సినిమా కార్యక్రమంలో కన్నీటిపర్యంతమయ్యారు. సాధారణంగా ఎంతో చలాకీగా, నవ్వుతూ కనిపించే ఆమె, ఓ విలేకరి అడిగిన వ్యక్తిగత ప్రశ్నకు తన భావోద్వేగాన్ని ఆపుకోలేకపోయారు. తండ్రిని గుర్తుచేసుకుని వేదికపైనే ఏడుస్తూ, ప్రెస్ మీట్ మధ్యలోనే వెళ్లిపోయారు. ఈ ఘటన పలువురిని కదిలించింది. వివరాల్లోకి వెళ్తే, సౌరభ్ ధింగ్రా హీరోగా నటిస్తున్న 'ఫస్ట్ టైం (01-01-01)' సినిమా ప్రమోషనల్ ఈవెంట్‌కు పాయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మీడియా అడిగిన ఓ ప్రశ్నకు బదులిస్తూ ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. ఇటీవల ఎదుర్కొన్న కష్టాల గురించి, ముఖ్యంగా తన తండ్రి గురించి ప్రస్తావన రావడంతో ఆమె కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. "నా రియల్ హీరో మా నాన్నే. వచ్చే నెలతో ఆయన చనిపోయి సంవత్సరం అవుతుంది," అంటూ కన్నీళ్లతో చెప్పారు. గతేడాది తన తండ్రి విమల్ కుమార్ రాజ్‌పుత్ క్యాన్సర్‌తో మరణించారని పాయల్ తెలిపారు. ఆయన మరణం తర్వాత తాను తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లానని, దాని నుంచి బయటపడేందుకు చికిత్స కూడా తీసుకున్నానని వెల్లడించారు. తన తండ్రి తన సినిమాలను ఎంతో ఇష్టంగా చూసేవారని, బోల్డ్ సినిమా అయినప్పటికీ 'ఆర్ఎక్స్ 100'లో తన నటనను మెచ్చుకున్నారని గుర్తుచేసుకున్నారు. పక్కనే ఉన్న వారు ఓదార్చే ప్రయత్నం చేసినా, పాయల్ తన దుఃఖాన్ని అదుపు చేసుకోలేక వేదిక నుంచి కిందకు వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.


# 'రాక్షసపురం' మూవీ విడుదల మే 7న




ప్రముఖ నిర్మాణ సంస్థ క్రియేటివ్ కమర్షియల్స్ అధినేత, సీనియర్ నిర్మాత కేఎస్ రామారావు తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న లేటెస్ట్ మూవీ 'రాక్షసపురం'. కన్నడలో సంచలన విజయం సాధించిన 'రాక్షసపుర' చిత్రానికి ఇది తెలుగు అనువాదం. ఈ చిత్రాన్ని మే 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాత కేఎస్ రామారావు అధికారికంగా ప్రకటించారు.?విభిన్నమైన నటనతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాజ్ బి శెట్టి ఈ సినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ ఇన్ స్పెక్టర్ పాత్రలో నటించారు. డాక్టర్ రవి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఒక ఉత్కంఠభరితమైన మర్డర్ మిస్టరీ థ్రిల్లర్. ఇన్వెస్టిగేషన్ డ్రామా నేపథ్యంలో సాగే కథనం ప్రేక్షకులను అడుగడుగునా థ్రిల్‌కు గురి చేస్తుంది.విడుదల తేదీ మార్పుపై నిర్మాత కేఎస్ రామారావు స్పందిస్తూ.."ఈ సినిమాలోని మేకింగ్ విలువలు, సస్పెన్స్ ఎలిమెంట్స్ నన్ను బాగా ఆకట్టుకున్నాయి. అందుకే ఎలాంటి రాజీ పడకుండా ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నాం. సినిమాను మే 1న విడుదల చేయాలని ముందుగా అనుకున్నప్పటికీ, మరిన్ని మెరుగైన థియేటర్లు, గరిష్ట స్థాయిలో ప్రేక్షకులకు చేరువయ్యేలా చేసేందుకు వీలుగా మే 7న విడుదల చేస్తున్నాం. వేసవి సెలవుల దృష్ట్యా ఈ తేదీ సినిమాకు కలిసి వస్తుందని భావిస్తున్నాం." అని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఐపీఎల్ సందడి మరియు ఓటీటీల పోటీ ఉన్నప్పటికీ, కంటెంట్ బలంగా ఉన్న చిత్రాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని, 'రాక్షసపురం' కచ్చితంగా ఆ కోవలోకి వస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేసింది.షోల వివరాలు: మే 7న విడుదల కానున్న ఈ చిత్రం కోసం ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నామని, మార్నింగ్ మరియు మ్యాట్నీ షోలకు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు డిస్ట్రిబ్యూటర్లు పేర్కొన్నారు.ట్రైలర్ అప్‌డేట్: త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను మరియు ఇతర ప్రోమోలను విడుదల చేసి ప్రమోషన్స్ వేగవంతం చేయనున్నారు.

# థియేటర్లలోకి ధనుష్ 'కర

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన కొత్త సినిమా 'కర' ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం ఏకకాలంలో విడుదల కాబోతోంది. విఘ్నేష్ రాజా దర్శకత్వం వహించిన ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. 1991 గల్ఫ్ యుద్ధం నాటి పరిస్థితులు, దేశంలో ఏర్పడిన ఇంధన సంక్షోభం నేపథ్యంలో ఈ సినిమాను పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి యు/ఏ సర్టిఫికెట్ జారీ చేశారు. సినిమా నిడివి 2 గంటల 41 నిమిషాలుగా ఖరారైంది. తెలుగులో ఈ సినిమాను విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ పతాకాలపై సీహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర విడుదల చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ధనుష్ స్వయంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'కర' ఒక సాధారణ వ్యక్తి అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న కథ అని, దర్శకుడు విఘ్నేష్ అద్భుతమైన ప్రతిభ ఉన్న వ్యక్తి అని ప్రశంసించారు. ఈ చిత్రంలో ధనుష్ సరసన మమితా బైజు హీరోయిన్‌గా నటించగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ పతాకంపై ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు.




## 'ఖల్‌నాయక్ రిటర్న్స్'లో
# ఐటెం సాంగ్



సంజయ్‌దత్ నటించిన కల్ట్‌క్లాసిక్ 'ఖల్ నాయక్' చిత్రానికి ఇటీవలే సీక్వెల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఖల్ నాయక్ రిటర్న్స్' పేరుతో ఇది తెరకెక్కనుంది. 'ఖల్ నాయక్'లోని 'చోళీ కే పీచే క్యా హై' పాట అప్పట్లో అత్యంత ప్రజాదరణ పొందింది. మాధురీ దీక్షిత్ నృత్యాలు యువతరాన్ని ఆకట్టుకున్నాయి. అదే సమయంలో ద్వందార్థాలతో కూడిన పాట ఇదనే విమర్శలు కూడా వచ్చాయి. ఇదిలావుండగా.. తాజా సీక్వెల్‌లో ఈ పాటను రీమిక్స్ చేయబోతున్నారట. ఇందులో తమన్నా నర్తించనుందని ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే తమన్నా పలు చిత్రాల్లో ఐటెంసాంగ్స్ చేసిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం 'స్త్రీ-2' చిత్రంలో తమన్నా చేసిన 'ఆజ్ కి రాత్' ప్రత్యేక గీతం విశేష ఆదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో 'ఖల్ నాయక్ రిటర్న్స్'లో ఆమె పేరునే పరిశీలిస్తున్నారని బాలీవుడ్ టాక్.



# అరుదైన గౌరవం

ప్రస్తుతం యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' షూటింగ్‌లో బిజీగా ఉంది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. కేరళలో జరుగుతున్న తాజా షెడ్యూల్‌లో పోరాట ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు. ఇదిలావుండగా త్వరలో రష్మిక మందన్న ఓ గ్లోబల్ ఈవెంట్‌లో సందడి చేయబోతున్నది. జపాన్‌లోని టోక్యోలో జరగనున్న గ్లోబల్ యానిమే అవార్డ్స్ వేడుకలో రష్మిక మందన్న ప్రజెంటర్‌గా వ్యవహరించనుంది.

ప్రపంచవ్యాప్తంగా యానిమేషన్ రంగంలో అద్భుత ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన సాంకేతిక నిపుణులతో పాటు సినిమాలకు గత పదేళ్లుగా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. భారత్ నుంచి ఈ ఏడాది గ్లోబల్ యానిమే వేడుకలో పాల్గొంటున్న ఏకైక భారతీయ నటి రష్మిక మందన్న కావడం విశేషం. ఇదొక అరుదైన గౌరవమని అంటున్నారు. అయితే 2024లో జరిగిన గ్లోబల్ యానిమే ఈవెంట్‌లో కూడా రష్మిక మందన్న పాల్గొన్నది.
ఈ వేడుకలో భాగమైన తొలి భారతీయురాలిగా ఆమె రికార్డు సృష్టించింది. మరోమారు రష్మిక మందన్న ఈ గ్లోబల్ ఈవెంట్‌లో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# మాఫియాను ప్రశ్నిస్తే హత్యలు చేస్తారా

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ
- జర్నలిస్టుల ప్రాణాలకు రక్షణ ఎక్కడ
- మాఫియా అరాచకాలపై నారాయణ ధ్వజం



**గూడూరు ( ప్రశ్న న్యూస్)** సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే మీడియాపై దాడులు చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మండిపడ్డారు. నెల్లూరు జిల్లా గూడూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

**- ఎర్రచందనం మాఫియాపై వార్త రాస్తే ప్రాణాలు తీస్తారా.?**

చిత్తూరు జిల్లా వి.కోటలో ఇటీవల జరిగిన జర్నలిస్టు హత్యను నారాయణ తీవ్రంగా ఖండించారు. ఎర్రచందనం స్మగ్లింగ్, మాఫియా ఆగడాలపై వార్తలు ప్రచురించినందుకు ఒక జర్నలిస్టును పొట్టనబెట్టుకోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడం కోసం మాఫియా ముఠాలు హత్యలకు పాల్పడటం అమానుషం అని ఆయన పేర్కొన్నారు.జర్నలిస్టు హత్య వెనుక ఉన్న అసలు సూత్రధారులను, ఆ మాఫియా నెట్‌వర్క్‌ను ప్రభుత్వం తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు.మీడియాపై దాడులు పెరగడం వల్ల భావప్రకటన స్వేచ్ఛ కరువవుతుందని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకే గొడ్డలిపెట్టు అని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వం సరైన రక్షణ కల్పించాలని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని కోరారు.

**- ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తారా**

చిత్తూరు జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్‌కు వ్యతిరేకంగా వార్తలు రాసినందుకు ఒక జర్నలిస్టును హత్య చేయడం అత్యంత దారుణం. కేవలం అక్రమాలను ప్రశ్నించినందుకే ప్రాణాలు తీస్తారా?" అని నారాయణ ప్రశ్నించారు. మాఫియా శక్తులు ఇంతగా రెచ్చిపోతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు పత్రికా స్వేచ్ఛను హరించడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరని అవమానమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, సీపీఐ నియోజకవర్గ సహాయక కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏ ఐఎస్ఎఫ్ నాయకులు రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో

# నాయి బ్రాహ్మణుల నిరసన



**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలో నాయి బ్రాహ్మణులు దిష్టిబొమ్మ దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఒక పోలీస్ అధికారి అధికారం ఉన్న అహంకారంతో తమ సమాజానికి చెందిన వ్యక్తిపై దుర్భాషలాడినట్లు వారు ఆరోపించారు. అలాగే, షాపు యజమాని తల్లిని కూడా అవమానిస్తూ మాట్లాడటం తీవ్రంగా బాధించిందని తెలిపారు.ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన నాయి బ్రాహ్మణులు, సంబంధిత అధికారిని విధుల నుంచి తొలగించినప్పటికీ, బాధిత కుటుంబానికి ప్రత్యేకంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి మండలంలో కూడా నిరసనలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో నాయి బ్రాహ్మణుల పట్ల గౌరవం పెరగాలంటే ఐక్యంగా స్పందించడం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్వాల రాజు, పాములపర్తి మర్కుక్ మండల్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బాలరాజు, ఉపాధ్యక్షుడు నర్సింలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్వాల రాజు, కొత్వాల రమేష్, కొత్వాల లాలయ్య, కొత్వాల శంకర్, పాతూరు స్వామి, కొత్వాల కనకరాజు, నర్సయ రాజు, ప్రేమ్ కుమార్, బాలరాజు, మలేష, విఠల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి),వార్షికోత్సవం



**గజ్వేల్( ప్రశ్న న్యూస్ )** గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిక్కత్ అంజుమ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమం సందర్భంగా ఆమె కళాశాల ప్రగతి నివేదికను సమగ్రంగా వివరించారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇష్టపడి కష్టపడి చదివితే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, అందరూ తప్పనిసరిగా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిపిడిసి సభ్యులు టి. లక్ష్మణ్, నరేష్, వి. గోపాల్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, మల్లేశం గౌడ్, జంగం రమేష్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు.అలాగే విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో చూపిన ప్రతిభను అభినందిస్తూ వారికి బంగారు పథకాలను ప్రదానం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. గణపతి రావు, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. వెంకటేష్, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. భవాని, జి. విజయ భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక మరియు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# హంతకులను ఉరితీయాల్సిందే.. జర్నలిస్టుల డిమాండ్

- గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి.. హంతకులను ఉరితీయాలని జర్నలిస్టుల డిమాండ్
- జర్నలిస్టుల రక్షణకు కఠిన చట్టం తేవాలి
- జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి అండగా నిలవాలి
- హంతకులను ఉరితీయాలని జర్నలిస్టుల డిమాండ్
- గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నా





**గూడూరు (ప్రశ్న న్యూస్)** వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూ మాఫియా అక్రమాలను ఎండగట్టినందుకు విలేకరిని దారుణంగా హతమార్చడాన్ని నిరసిస్తూ గూడూరులో పాత్రికేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలపై గళమెత్తే విలేకరిని కిరాతకంగా హతమార్చడం ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దాడిగా పాత్రికేయ లోకం అభివర్ణించింది. చిత్తూరు జిల్లా వీ.కోట ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్యను నిరసిస్తూ బుధవారం గూడూరులో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన అనంతరం ఆర్డీఓ సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు.

**- మాఫియా అక్రమాలను ప్రశ్నించినందుకే దాడి**

ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు షేక్ జమాలుల్లా, మందా ప్రభుదాస్ మాట్లాడుతూ, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ అవినీతి పరులు, ఎర్ర చందనం, ఇసుక, క్వార్జ్ మాఫియాల అక్రమాలను వెలుగులోకి తెస్తున్న పాత్రికేయులపై ఇటువంటి దాడులు జరగడం దారుణమన్నారు. జగన్మోహన్ రెడ్డిని రౌడీ షీటర్లు అత్యంత క్రూరంగా హతమార్చడం నాగరిక సమాజం తలదించుకునేలా ఉందన్నారు. అక్రమాలను ప్రశ్నించే వారి గొంతు నొక్కడమే లక్ష్యంగా ఇటువంటి హేయమైన చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

**- కుటుంబానికి అండగా ఉండాలి**

ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు షేక్ జమాలుల్లా, మందా ప్రభుదాస్ మాట్లాడుతూసమాజంలో జరుగుతున్న అవినీతిని, ఎర్రచందనం, ఇసుక, క్వార్జ్ మాఫియాల గుట్టును రట్టు చేస్తున్నారన్న కక్షతోనే జగన్మోహన్‌రెడ్డిని రౌడీషీటర్లు కిరాతకంగా నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జర్నలిస్టుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి జర్నలిస్టుల రక్షణకు కఠిన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధు లు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని యువకుడు దుర్మరణం



**వేములవాడ / బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాంపల్లి శివారులోని కరీంనగర్--సిరిసిల్ల ప్రధాన రహదారిపై వేగంగా వచ్చిన లారీ బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామానికి చెందిన సంపంగి రవి (35)గా గుర్తించారు. ఉదయం సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో రవి తీవ్ర గాయాలపాలై ప్రాణాలు కోల్పోయాడు.మృతుడికి భార్య మంజుల, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి అతనే ఆదారం కావడంతో ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే సత్యం సేవలతో గ్రామాల్లో

# గణనీయంగా అభివృద్ధి

- నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం
- స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు
- ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ వేడుకలు - లబ్దిదారులకు నేతల శుభాకాంక్షలు



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు పెరుక లక్ష్మారెడ్డి--లచ్చవ్వ దంపతులు బుధవారం వారి కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా గృహ ప్రవేశం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం,రాష్ట్ర ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, చొప్పదండి



ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం నిరంతరం ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తూ ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాల ద్వారా నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చుతుందని ప్రశంసించారు.లబ్ధిదారులు లక్ష్మారెడ్డి--లచ్చవ్వ దంపతులకు నూతన గృహ ప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడూ వినియోగించుకోవాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు కొలువుల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ వార్డు సభ్యులు కొలుపుల మల్లేశం, అక్కరాజు తిరుపతి,కల్లెపల్లి మమత - శంకర్,గ్రామస్తులు కొలుపుల రాజు,పెరుక మల్లారెడ్డి,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెరుక గౌతమి - మహేష్,సుధాకర్,తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఆలోచనలతో ప్రపంచానికి

# హరిత సందేశం హర్షణీయం

- గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కు అంతర్జాతీయ గుర్తింపు - సంతోష్ కుమార్ కు అభినందనలు
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా నేత, నీలోజిపల్లి సర్పంచ్ : అనుముల భాస్కర్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకుడు, నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించిన హరిత హారం కార్యక్రమం స్ఫూర్తితో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేశారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే అలవాటును సమాజంలో భాగం చేసి, పుట్టినరోజులు,వివాహ వార్షికోత్సవాలు వంటి శుభకార్యాల సందర్భాల్లో మొక్క నాటే సంప్రదాయాన్ని ప్రోత్సహించారని అన్నారు.చొప్పదండి నియోజకవర్గానికి చెందిన సంతోష్ కుమార్ సాధించిన ఈ గుర్తింపు ఈ ప్రాంతానికి గర్వకారణమని, లండన్ పార్లమెంట్‌లో గ్లోబల్ గ్రీన్ అవార్డు అందుకోవడం ఆనందకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు అనుముల భాస్కర్ తెలిపారు.


## వివిధ రకాల పంటలలో తీసుకోవలసిన సమగ్ర యాజమాన్యం పద్ధతులపై రైతులకు అవగాహన..!



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వావిద్యాలం నిర్వహిస్తున్న రైతులు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమని కూల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. వ్యవసాయ విశ్వావిద్యాలయానికి చెందిన రాజేంద్రనగర్ హైదరాబాద్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ సైంటిస్ట్ ఐతీ. పి. సతీష్ వివిధ పంటలో తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్యం పద్ధతుల గురించి వివరించారు. ముక్యంగా వరిలో నరుమాడిలో యాజమాన్యం, నీటి యాజమాన్యం గురించి వివరిస్తూ వ్యవసాయ విశ్వావిద్యాలం వారు రూపొందించిన సన్న రకాలు అయినట్టు వంటి సన్న విత్తనాలు పండించాలని సూచించారు. వెర్మికంపోస్ట్ బెడ్ ప్రేపరషన్ విధానం, మట్టి పరీక్ష చేస్కోవడం వల్ల అలిగే లాభాలు పత్తి మరియు మొక్కజొన్న పంటలలో వచ్చే కలుపు మరియు చీడపిడాల గురించి వివరిస్తూ పంట మార్పిడి పద్ధతిని విద్దిగా పాటించాలని సూచించారు. అలాగే జీవనియంత్రనా పద్ధతులను కూడా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సమాతుల్య ఎరువుల వినియోగం మరియు వరి కోయలు కాల్చడం వలన జరిగే నష్టం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత డాక్టర్ సిహెచ్ .రమ్య శ్రీ పంటల ఖర్చులు తాగించేందుకు రైతులు సంయుక్తంగా ఉండి సాగుబడి మరియు మార్కెటింగ్ కలిసికట్టుగా చేయాలనీ కోరారు పంట దిగుబడి మాత్రమే కాకుండా నేల తల్లి ఆరోగ్యని కూడా కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న , ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్, రైతులు, మరియు హార్టికల్చర్ డిపార్ట్మెంట్ కీర్తన హెచ్ఈఓ , వెటర్నరీ డాక్టర్ ఐతీ. పి. ప్రియాంక , ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీధర్ , మండల అగ్రికల్చర్ ఆఫీసర్ . శ్వేత కుమారి, ఎక్సటెన్షన్ ఆఫీసర్ నిరోషా పాల్గొన్నారు.

# రహదారిపై అక్రమ నిర్మాణం.. చర్యలు ఏవి.?

- నోటీసులకే పరిమితం కూల్చివేతలు ఎప్పుడు.?
- బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఉన్నత అధికారులు, ప్రభుత్వ ఆదాయానికి గండి







**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. ముఖ్యంగా మౌలాలి సర్కిల్‌లోని వినాయక నగర్ ప్రాంతంలో జరుగుతున్న ఒక భారీ నిర్మాణం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జోనల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.వివరాల్లోకి వెళితే, వినాయక నగర్‌లో మూడు గుళ్ళ సమీపంలో ఉన్న 100 అడుగుల ప్రధాన రహదారిపై ఒక భారీ భవన నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. అధికారికంగా ఈ నిర్మాణానికి నివాస గృహం (రెసిడెన్షియల్) కోసం అనుమతులు తీసుకున్నట్లు సమాచారం. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ, సెట్‌బ్యాక్‌లు లేకుండా కమర్షియల్ భవనంగా నిర్మాణం జరుగుతుండటం గమనార్హం.ప్రధాన రహదారిపై ఇలాంటి భారీ వాణిజ్య నిర్మాణం చేపట్టడం వల్ల భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై మూడు నెలలుగా పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. నిర్మాణం పునాది దశలోనే ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇప్పుడు భవనం పూర్తి దశకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాధారణ ప్రజలు చిన్న ఇల్లు కట్టుకున్నా అనేక నిబంధనలు చూపించే అధికారులు, ఇంత పెద్ద స్థాయిలో జరుగుతున్న ఉల్లంఘనలను చూడనట్లుగా వ్యవహరించడం వెనుక కారణాలేమిటని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా నిర్మాణదారులకు ప్రోత్సాహం లభిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇదే సమయంలో అధికారులపై అంతర్గత ఒప్పందాల ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మామూళ్ల లావాదేవీల ప్రభావంతో నిబంధనలు పక్కనపెట్టారని స్థానికులు అనుమానిస్తున్నారు. భవనం పూర్తయ్యాక తూతూమంత్రంగా చర్యలు తీసుకోవడం కన్నా, ఇప్పుడే స్పందించి అక్రమాలను అడ్డుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వినాయక నగర్‌లోని ఈ నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే ఇలాంటి అక్రమ నిర్మాణాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారుల దాడులు

- దాదాపు 110 క్వింటల్లా బియ్యం స్వాధీనం - డి.ఎస్.పి వెంకటేశం ఆధ్వర్యంలో దాడులు
- అక్రమరేషన్ బియ్యం రవాణాపై ఉక్కు పాదం మోపుతున్న డిఎస్పి వెంకటేశం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పెద్ద గోల్కొండ ప్రాంతంలో అక్రమ రేషన్ బియ్యం దందాపై సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు మరోసారి మెరుపు దాడులు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ టీం--2 డి.ఎస్.పి వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో సుమారు 110 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఇదే ప్రాంతంలో అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో అధికారులు పర్యవేక్షణను పెంచి, కచ్చితమైన ప్రణాళికతో దాడులు చేపట్టినట్లు డిఎస్పి వెంకటేశం వెల్లడించారు.గతంలో కూడా ఏప్రిల్ 18, 23 తేదీలలో రెండుసార్లు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినప్పటికీ, అక్రమ రవాణాదారులు తమ కార్యకలాపాలను ఆపకుండా కొనసాగించడం గమనార్హం. ఈసారి నిర్వహించిన దాడుల్లో డీసీఎం ఐచర్ వాహనం (ఏపీ 28 టిసి 0286), మహీంద్రా మినీ ట్రక్ (టీఎస్ 05 యుసి 5645)లను అధికారులు సీజ్ చేశారు. ఈ వాహనాల ద్వారా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు.దాడుల్లో పాల్గొన్న ఇన్స్పెక్టర్ పాండరి, ఎస్సై వెంకటేశ్వర్లు, ఎస్సై సాంబశివరావు, డీటీసీఎస్ రామకృష్ణ తదితరులు సమన్వయంతో చర్యలు చేపట్టి, నిందితులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశం మాట్లాడుతూ పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా దారి మళ్లించడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. ఇటీవల కొన్ని పత్రికలలో వస్తున్న కథనాలనుపై స్పందించడం జరుగుతుందని ఇలాంటి దందాలను పూర్తిగా అరికట్టేందుకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా కొనసాగుతున్న ఈ అక్రమ రవాణాపై ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారాన్ని అధికారులకు అందించాలని కోరారు. తరచూ దాడులు జరుగుతున్నప్పటికీ అక్రమ రేషన్ మాఫియా దందా ఆగకపోవడం అధికార యంత్రాంగానికి సవాల్‌గా మారింది.

దీనిపై సివిల్ సప్లై కమిషనర్ స్పందించి మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయితే టాస్క్ ఫోర్స్ టీం లు 5 ఉన్న కేవలం టీం--2 అధికారులే నిత్యం దాడులు చేసి రేషన్ బియ్యం అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నారు. అయితే మిగతా సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ టీం లకు సంబంధించిన అధికారులు, స్థానిక పోలీసులు దాడులు జరాపకపోవడం వెనుక ఆర్థిక లావాదేవీల ఒప్పందాలు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# కవితకు 'టీఆర్ఎస్' షాక్

- పార్టీ పేరును రిజిస్టర్ చేయవద్దని ఈసీకి లేఖ!



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవితకు తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు తుపాకుల బాలరంగం షాకిచ్చారు. కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారడంతో బాలరంగం తన పార్టీని 2023లో రిజిస్టర్ చేయించారు. ఈ నేపథ్యంలో కవిత 'టీఆర్ఎస్' పార్టీని రిజిస్టర్ చేయవద్దని, అలా చేస్తే తన పార్టీకి నష్టం జరుగుతుందని ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తన టీఆర్ఎస్ పార్టీని ఎన్నికల సంఘం 2023లో రిజిస్టర్ చేసినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్యాస్ సిలిండర్ గుర్తుతో పది నియోజకవర్గాల్లో పోటీ చేసినట్లు వెల్లడించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన తుపాకుల బాలరంగం 'టీఆర్ఎస్' సంక్షిప్త నామంతో పార్టీని స్థాపించారు. బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీని స్థాపించారు. కవిత నాలుగు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. పాతికేళ్ల క్రితం కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ సంక్షిప్త నామం వచ్చేలా ఆమె పార్టీని ప్రకటించారు.

## నల్లమల అడవుల్లో అరుదైన
# పీకాక్ టరంటులా సాలీడు

- ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



అమరావతి (ప్రశ్న న్యూస్) తూర్పు కనుమలకే తలమానికమైన అరుదైన జీవి పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుం బిగించింది. ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా అంతరించిపోతున్న జాతుల జాబితాలో ఉన్న పీకాక్ టరంటులా (పోఏసీలోతెరియా మెటాలికా) అనే సాలీడు పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, అటవీ శాఖ ఈ కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నాగార్జున సాగర్ – శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలోని అడవుల్లో ఈస్టర్న్ ఘాట్స్ వైల్డ్‌లైఫ్ సొసైటీ సహకారంతో ఏపీ అటవీ శాఖ ఈ సాలీడుపై పరిరక్షణ స్థితి సర్వేను ప్రారంభించింది. నీలం రంగులో మెరిసిపోయే ఈ పీకాక్ టరంటులా ప్రపంచంలో కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల్లోని చాలా చిన్న ప్రాంతానికి మాత్రమే పరిమితం. ఇది అత్యంత అరుదైన, ప్రత్యేకమైన జీవి కావడంతో దీనిని కాపాడుకోవడం ఎంతో కీలకం. ఈ సర్వే ద్వారా నల్లమల అడవుల్లో ఈ సాలీళ్ళ జనాభా, విస్తరణ మరియు ఆవాసాల పరిస్థితిని అంచనా వేయనున్నారు. ఈ వివరాల ఆధారంగా వాటి భవిష్యత్తును కాపాడేందుకు పటిష్టమైన పరిరక్షణ ప్రణాళికలు రూపొందిస్తారు. కేవలం పెద్ద జంతువులే కాకుండా, ఇలాంటి అరుదైన, ప్రత్యేకమైన జీవులను కాపాడుకోవడం కూడా జీవవైవిధ్య పరిరక్షణలో ముఖ్య భాగమని అధికారులు తెలిపారు. ఈ దిశగా చేపట్టిన ఈ కార్యక్రమం ఎన్నో మంచి పనులకు నాంది పలుకుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పదవి వచ్చిందనే అహంకారం వద్దు

- మంగళగిరిలో టీడీపీ నూతన కార్యవర్గానికి శిక్షణ తరగతులు



అమరావతి (ప్రశ్న న్యూస్) పదవి వచ్చిందనే అహంకారం వద్దని, అందరినీ కలుపుకుని సమన్వయంతో ముందుకు సాగాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులకు స్పష్టం చేశారు. నాయకుల పనితీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష ఉంటుందని, పనితీరు ఆధారంగానే గుర్తింపు లభిస్తుందని ఆయన తేల్చిచెప్పారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నూతన కార్యవర్గ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులకు లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మిమ్మల్ని నాయకత్వం ఎలా గుర్తించిందో, మీరు కూడా నాయకత్వాన్ని అలాగే గుర్తించాలి. నిన్నటి వరకు వేరు, ఈ రోజు నుంచి వేరు. మీరు చేసే ప్రతి పని పార్టీకి వర్తిస్తుంది. మీరు మంచి చేస్తే పార్టీకి మంచి జరుగుతుంది" అని దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో నాయకులు అందరితో కలిసి పనిచేయాలని లోకేష్ సూచించారు. పార్టీ నిర్మాణం, నిర్వహణ వంటి అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని కోరారు. అంతకుముందు, కొత్తగా నియమితులైన సభ్యుల కోసం నిర్వహించిన పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తరగతులను ఆయన ఆసక్తిగా విన్నారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588